ANDHRA BHOOMI Phone: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్యాలియల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ,, 2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు } సెం.మీ. 4-00 (నర్ భార్ ఆదనం)
వివరాలకు: అడ్వర్ టైజ్ మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

111882

ఆంధ్రభూమి చందా రేట్లు

| | ప్లానికి పబ్లిషర్ ద్వారా | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| ఒక నెలకు | 3-75 | 4-35 | 4-90 |
| మూడు నెలలకు | 11-00 | 13-00 | 14-50 |
| అర్ధ సంవత్సరానికి | 21-50 | 25-50 | 28-50 |
| సంవత్సరానికి | 42-00 | 50-00 | 56-00 |

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 8 : సంచిక 134 * సికిందరాబాద్ 16-2-1968 శుక్రవారం * 6 పేజీలు : 12 పైసలు

# 1968-69 సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌లో 5.67 కోట్ల తరుగు

## అదనపు పన్నులద్వారా లోటు కొంతమేర భర్తీచేయనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

## సెకండరీ స్థాయివరకు బాలురకుఉచితవిద్యా సౌకర్యం:పలుసంక్షేమపథకాలకు కేటాయింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15

రెవెన్యూ శాఖలో 5 కోట 67 లక్షల రూపాయల మేర లోటుకల 1968-69వ సంవత్సర బడ్జెట్‌ను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీకి సమర్పించారు.

### బడ్జెట్ విశేషాలు

* రెవెన్యూ శాఖలోద 5.67 కోట్ల తరుగు.
* వితనాలు, తెగుళ్ళ మందుల కొనుగోలుకు 81 లక్షల కేటాయింపు.
* పంపింగ్ పథకాలకు అదనంగా 16 లక్షల 19వేల కేటాయింపు.
* కళాశాలల అధ్యాపకులకు యు. జి. సి. స్కేళ్ళు అమలుకై 48 లక్షల కేటాయింపు.
* షెడ్యూల్డ్ కులాలు ఇతర వెనుకబడినతలలవారికి స్టైపెండ్ షిప్పులు ఇవ్వడానికి 1కి లక్షల కేటాయింపు.
* సెకండరీ స్థాయివరకు బాలురకు కూడా ఉచిత విద్యాసౌకర్యం.
* హరిజన, గిరిజన, విముక్త జాతులవారి సంక్షేమానికి సమగ్ర పథకం.
* అకరాలవారికి ఇళ్ళ స్థలాలతో పాటు ఇచ్చే నగదు గ్రాంటు 50 నుండి 100 రూపాయలకు హెచ్చింపు.
* హరిజన లోన్ డింగ్ గ్రాంటు

(మిగతా 6వ పేజీలో)

దీనిని బట్టి మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతటి క్లిష్టరూపం ధరించినదో స్పష్టమవుతున్నది.

రానున్న సంవత్సరంలో రెవెన్యూ శాఖా క్రింద 199 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తే ఖర్చు మాత్రం 204 కోట్ల 67 లక్షల రూపాయలు ఉంటుందని ముఖ్యమంత్రి అంచనా వేసారు.

1967 - 68వ సంవత్సరంలో 171 కోట్ల 66 లక్షల రూపాయల ఆదాయం లభిస్తుందని మొదట అంచనా వేయగా ఆ తరువాత సవరించిన అంచనాలను అట్టి 191 కోట్ల 32 లక్షల రూపాయల ఆదాయం లభించినట్టు తేలింది

అదే విధంగా గత సంవత్సరం ఖర్చు కూడా 184 కోట్ల ముందుగా వేసిన అంచనా) నుండి 193 కోట్ల 90 లక్షల రూపాయలకు (సవరించిన అంచనాల ప్రకారం) పెరిగింది.

ఎక్సైజ్, అమ్మకం పన్ను స్టాంప్ డ్యూటీ, వాహనాల పన్ను మొదలైనవి లోగడకంటె బాగా వసూలయే అవకాశాలదృష్ట్యామా, భూమిశిస్తుకు సంబంధించిన కొత్త చట్టంక్రింద రద్దు కోట్ల రూపాయల నికరాదాయం లభించనున్న దృష్ట్యానూ 1968-69వ సంవత్సరంలో ఆదాయ పరిస్థితి మెరుగు పడగలదని అంచనా వేసారు.

1968-69వ సంవత్సర ప్రణాళికా పెట్టుబడి కనీసం 72 కోట్ల రూపాయల మేర ఉండనున్నదనీ వివిధ రంగాలకు కేటాయింపులు గత సంవత్సరంవలెనే ఉండవచ్చనీ ముఖ్యమంత్రి చెప్పారు. 53 కోటి రూపాయల మేర కేంద్రం నుండి సహాయం లభించగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

సవరించిన అంచనాల ప్రకారం పెట్టుబడి క్రింద గత సంవత్సరం 88 కోట్ల 93 లక్షల రూపాయల మేర వ్యయం కాగా రానున్న సంవత్సరంలో 88 కోట్ల 68 లక్షల రూపాయల మేర కాగలదని అంచనావేసారు.

1968-69వ సంవత్సరం బడ్జెట్ ఆశరుకు 18 కోట్ల 7 లక్షలరూపాయల తరుగు ఉండవచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. దానిలో కొంతమేర అదనపు పన్నుల రూపంలో భర్తీ చేయడంజరుగుతుంది. మిగతాది ప్రస్తుతానికి భర్తీ కాదని ఆయన అన్నారు.

**బాలురకు ఉచిత విద్యా సౌకర్యం**

ముందు కానించినట్టుగానే ఈబడ్జెట్ ప్రతిపాదనలవల్ల భారం తొలగే అవకాశాలేమీ కనిపించలేదు. అయితే పలు సంక్షేమ పథకాల నిర్వహణకు అవకాశం కల్పించారు. సెకండరీ స్థాయిలో బాలురకు యావన్మందికీ ఉచిత విద్యా సౌకర్యం కల్పించడమనేది ఆ పథకాలన్నిటిలోకి ప్రధానమైనది. ఇంతవరకూ ప్రాథమిక స్థాయిలోనే బాలురకు ఉచిత విద్యా సౌకర్యం ఉన్నది. హయ్యర్ సెకండరీ స్థాయివరకూ ఇప్పటికే బాలికలకు ఆ సౌకర్యం ఉన్నది.

ఆ పథకంవల్ల సంవత్సరానికి 65లక్షల రూపాయల మేర ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతుంది.

ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగపాఠం ఈ విధంగా ఉన్నది

### ఆర్థిక పరిస్థితి

1967జూన్‌లో కితంపారి బడ్జెటును సమర్పించాము. ఆ తర్వాత దేశంలో ప్రారంభమైన ఆర్థికమాంద్యం ఇంకా పాగుతూ వెళ్ళింది. 1967 సెప్టెంబర్, అక్టోబరువెలలో వానలు కురవకపోవటం వలన పంటలు దెబ్బతిటాయేమోనని భయపడినప్పటికీ ఇప్పుడు పంటలు బాగా పండగలవనే నమ్మకం కలుగుతోంది. వాతావరణ పరిస్థితులు అప్పటికన్న అనుకూలించినవి ధరల పెరుగుదల కూడా మొత్తంమీద తగ్గింది. నిజానికి. ఇటీవల వారాలలో కొన్ని వస్తువుల ధరలు తగ్గుముఖం చూపిస్తున్నవి. ఇక రాబోయేట బాగా పండటం వలన, ధరలు ఇంకా స్థిరపడి పుండగలవు.

మనరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పదేళ్ళకాలంలో 1956-57లో 57.99 లక్షల టన్నులుగావున్న ఆహారధాన్యాల ఉత్పత్తి 1966-67లో 62.42 లక్షల టన్నులకు పెరిగింది. గడచిన సెప్టెంబర్ నుంచీ వానలు కురవకపోయినప్పటికీ ఈ ఏడాది మొత్తంమీద ఆహారధాన్యాల ఉత్పత్తి కనీసం సంవత్సరంకన్న అధికంగానే ఉంటుంది.

గడచిన రెండు ప్రణాళికల కాలంలో పారిశ్రామిక ఉత్పత్తిరంగంలో పెరుగుదలలు చెప్పుకోదగ్గవిగానే ఉన్నాయి. అయితా, రాష్ట్రంలోని పారిశ్రామిక వ్యవస్థ దుర్బలంగావుంది. మొత్తం దేశపు పారిశ్రామిక ఆదాయంలో 100కి ఇరుమారు మూడున్నరపాళ్ళు మాత్రమే మన రాష్ట్రంనుంచి లభిస్తోంది.

ఈ రెండు పంచవర్ష ప్రణాళికల మొత్తం వినియోగం 541 కోట్లు. ఇందులో 59 శాతం నీటిసాగు, విద్యుచ్ఛక్తి పై వినియోగమయింది. అందువలన కొత్తగా 21 లక్షలఎకరాలకుసాగునీటి సమకూరింది. విద్యుచ్ఛక్తి స్థాపితశక్తి 193 మెగావాట్లకు పెరిగింది. గడచిన రెండు సంవత్సరాలలో. నీటిసాగు వసతి మరొక 11 లక్షల ఎకరాల ప్రాంతానికి

(మిగతా 2వ పేజీలో)



## భాషా తీర్మానానికి శాసనసభ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 15(సి.టి.ఐ) భాషాసామాన్యపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రధానిని కోరుతూ, పతికక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణను ముఖ్యమంత్రి ఆమోదించిన తరువాత అధికారభాషాబిల్లును రాష్ట్ర శాసనసభ నేడు ఆమోదించింది.

అన్నిపార్టీల నాయకులతోపాటు ముఖ్యమంత్రులందరూఈసమావేశంలో పాల్గొనాలని సవరణకోరింది.

ఇంగ్లీషు ప్రాంతీయభాష రెండు మాత్రమే ఉండాలనికోరే సవరణపథ తోసివుచ్చింది.

పార్లమెంటు ఆమోదించిన అధికార భాషా తీర్మానంపై అమలును కొంతకాలం నిలిపి వేయాలని కేంద్ర పర్యటనలలో జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్ కావాలని కోరుతూ ప్రవేశపెట్టిన సవరణలను కూడా సభ తోసివుచ్చింది

(శ్రీ బద్రి విశాల్ పిట్టీ (ఎస్. ఎస్. పి) ఇష్టం లేని వారిపైన ఇంగ్లీషును హిందీని బలవంతాన రుద్దుతున్నారని చెప్తూ వాకౌట్ చేశారు, ఈ తీర్మానం ఉద్దేశం ఉరూను అణచి వేయడమే నంటూ మజ్లిస్ సభ్యులు ముగ్గురూ వాకౌట్ చేశారు. మరొకఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు కూడా వాకౌట్ చేశారు.

అన్ని రాష్ట్రాలు ప్రతిభాషాసూత్రాన్ని గట్టిగా అమలు పరచాలని. కేంద్ర అఖిలభారత సర్వీసులలో నియామకాల సందర్భంగా ఏ భాషావర్గం వారికి కూడా అన్యాయంజరగదన్న హామీఉండాలని కోరుతున్న అధికార భాషాబిల్లును ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న శాసన సభలో ప్రవేశ పెట్టారు.

ప్రతిపక్షాల చర్యలవల్ల నిరాశాజనక భాషాసామాన్య పరిష్కారం కాదని ముఖ్యమంత్రి నేడు చర్చకు సమాధానమిస్తూ అన్నారు. ఇదివరలో బిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్నామని. ఇప్పుడు ఇంగ్లీషు, హిందీ, తెలుగు-మరేసామ్రాజ్యాన్ని కూడా ఒప్పుకోమని ముఖ్యమంత్రి అన్నారు.

అన్ని జాతీయభాషలనూ వీలైనంత త్వరలో అభివృద్ధిపరచాలని ఆయన అన్నారు.

తీర్మానంపై మూజువాణి వోటింగు జరిగినతర్వాత సభఆమోదించినట్టు ప్రకటించారు.

ఇటీవల పార్లమెంటు ఆమోదించిన భాషా తీర్మానం ఫలితంగా హిందీయేతర రాష్ట్రాలవారికి కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని ఈ తీర్మానం కోరుతున్నది.

హిందీని బలవంతంగా రుద్దడాన్ని తీర్మానం వ్యతిరేకించింది. అయితే భారత రాజ్యాంగంలో పొందుపరచిన సమైక్యసంస్కృతి సాధించడానికి ఉమ్మడి సాధనంగా రూపొందించడానికి వీలుగా హిందీని అభివృద్ధిపరచాలని అన్ని రాష్ట్రాలూ హిందీ అభివృద్ధికి దోహదం చేయాలని అయన అన్నారు.

## బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రతిపక్షాల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15

ముఖ్యమంత్రి నేడు శాసనసభలో సమర్పించిన బడ్జెట్ అర్థరహితంగానూ, అసంతృప్తికరంగానూ ఉన్నదని వెక్కుమంది ప్రతిపక్షసభ్యులు విమర్శించారు

నిత్యావసర వస్తువుల ధరలు అనుదినం పెరిగిపోతూ ఉండడం, ప్రభుత్వోద్యోగులను ఉద్యోగాల నుండి తొలగించడం వంటి ప్రధాన సమస్యలను బడ్జెట్‌లో ప్రస్తావించ నందుకు ప్రతిపక్షాల సభ్యులు విచారం వ్యక్తంచేసారు.

వీటిలు వారుతున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బడ్జెట్ ప్రసంగం ప్రతిబింబిస్తున్నదని తంగిమెల నాగిరెడ్డి అన్నారు. ఈ ప్రసంగం 'చావుకేక' వలె ఉన్నదని బాబిలాల వ్యాఖ్యానించారు.

ఈ ప్రసంగంలో కొత్తదనమే లేదనీ, రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం గురించి ప్రస్తావన అయినా లేదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతులచ్చన్న అన్నారు. దళితజాతుల విషయం పూర్తిగా నిర్లక్ష్యంచారనీ ఉద్యోగం నుండి తొలగించిన ప్రభుత్వోద్యోగులకు తిరిగి ఉద్యోగాలు కల్పించే విషయం సూచనమాత్రంగానయినా లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

రెండేళ్ళుగా ప్రణాళిక అటూ ఇటూ లేకపోయినప్పటికీ ఇప్పుడు ఏదో రాష్ట్ర ప్రణాళిక అటూ ఉన్నదనే అభిప్రాయం కలిగి చదానికి ప్రభుత్వం ప్రయత్నించడం శోచనీయమని వరాల గౌతులచ్చన్న అన్నారు.

ఈబడ్జెట్‌లోని ప్రతిపాదనలు మూలంగా సామాన్యునిపై భారం మరింతగా పెరుగుతుందని కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ స్వర్ణ వేమయ్య విమర్శించారు.

ఇంజనీరు నిరుద్యోగ సమస్య పరిష్కారం గురించిగానీ. పంచాయతీ సమితుల అధ్యాయాన పనిచేసే ఉపాధ్యాయుల సమస్యపరిష్కారం గురించి కాని ఈ బడ్జెట్‌లో ప్రస్తావించనందుకు ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. అటు కేంద్ర ప్రభుత్వం కాని. ఇటు రాష్ట్రప్రభుత్వం కాని సాలుగవ ప్రణాళిక ఇంతవరకు. రూపొందించకపోవడం విచారకరమని అన్నారు.

ఇది దివాళాకోరు బడ్జెట్ అనీ సంక్షేమ పథకాలన్నిటికీ స్వస్తి చెప్పారని శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

పంచవర్ష ప్రణాళికలు క్రమంగా ఇప్పుడు వార్షిక ప్రణాళికలకు దిగజారినవనీ ప్రభుత్వం ఊబిలోకి దిగినదని శ్రీ వావిలాల అన్నారు.

ప్రభుత్వం ఇక ఈ ఏడాది ఒకే ఒక ఘనకార్యం లాఠీచార్జీలు కాల్పులు తప్ప మరేమీ చేయకూడదేమో అని నాగిరెడ్డి అన్నారు.

**తెలంగాణ అభివృద్ధిపట్ల నిర్లక్ష్యం**

47 కోట్ల మేరకు పేరుకొని ఉన్న తెలంగాణా ప్రాంతీయ సంఘం నిధులు వినియోగించుకొనడంలేదనీ, తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాల అమలు కలతిస్పష్టమైన మొత్తం. 2 కోట్ల 80 లక్షల రూపాయలుమాత్రమే కేటాయించడం శోచనీయమని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఏ. హెచ్. రాజే

(మిగతా 6వ పేజీలో)

## పారిశుద్ధ్యపన్ను హెచ్చింపునకు కార్పొరేషన్ నిరాకరణ

### 1968-69 బడ్జెట్‌కు సర్వసభ్య సమావేశం ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 15(ఎ.ఎన్.ఎస్) 1968-69 సంవత్సరానికి తగులు-మిగులు లేని బడ్జెట్‌ను నేడు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆమోదించినది. ఈ బడ్జెట్‌లో ఆదాయమూ ఖర్చూ 4,72,07,738 రూపాయలు

బడ్జెట్ ప్రతిపాదనలను చర్చించడానికి జనవరి 4 మండి 10 వరకుసర్వసభ్యసమావేశాలుజరిగాయి.

బడ్జెట్ కొన్ని ముఖ్యమైనమార్పులతో నేటి రాత్రి చాలా ప్రొద్దుపోయిన తర్వాత ఆమోదించారు. మేయర్ శ్రీ కె కొండారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ బడ్జెట్‌ను స్థాయీసంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. యాదగిరి జనవరి 4వ తేదీన ప్రతిపాదించారు.

ఆదాయం వ్యయాలకు సంబంధించిన అనేక అంశాల విషయంలోస్థాయీసంఘం కమిషనర్ ప్రతిపాదనలను ఆమోదించలేదు,

ప్రస్తుత ఆస్తిపన్నులలో సర్దుబాటు జరపాలని కమిషనర్ ప్రతిపాదించారు. పారిశుద్ధ్యపు పన్ను ఒక శాతం. విధిదీపాలపన్ను రెండుశాతం పెంచాలని అదనపు డెవేళ పన్ను రద్దుచేయాలని పిటిదరాబాద్‌లోసాధారణ నీటి పన్నులను 35 శాతం నుండి 25 శాతానికి తగ్గించాలని ఆయన ప్రతిపాదించారు ఈ సర్దుబాటు ద్వారా అదనంగా 54.15 లక్షల ఆదాయం లభిస్తుందని అంచనా.

స్థాయీ సంఘం ఈ మార్పులకు ఆమోదించలేదు. పన్నువిధింపు శాతం చాలా ఎక్కువగా ఉన్నదని, ప్రజలు ఇంతభారాన్ని భరించలేరని ఈ సంఘం అభిప్రాయం పడినది. వేసిన పన్నులు వసూలుచేయడానికి తీవ్ర ప్రయత్నం జరగాలని, అప్పులకు తిరిగిచెల్లువకట్టడం సక్రమంగాజరపాలని తద్వారా కార్పొరేషన్‌కు మంచి ఆదాయం వస్తుందని ఈ సంఘం పేర్కొన్నది.

ఈ విధంగా ఆస్తిపన్నుల రూపంలో కమిషనర్ అంచనా ప్రకారం 3 615 కొట్టకు మారుగా 1,61,57,650రూపాయలు వసూలవుతాయనిస్థాయీసంఘం అంచనా వేసింది. ఈ ప్రతిపాదనను కార్పొరేషన్ ఆమోదించింది.

వృత్తిపన్నుల ద్వారా 10 66,200 స్థిరాస్తుల మార్పిడిపై పన్ను ద్వారా 12లక్షలు, వినోదపు పన్ను ద్వారా 55 లక్షలు, సైకిళ్ళపై పన్ను ద్వారా 3.5 లక్షలు వసూలుచేయడానికి కార్పొరేషన్ ఆమోదించింది.

ఆక్షాయ్ రద్దుకు పరిహారంగా ప్రభుత్వం నుండి లభించే మొత్తం45 48,260 రూపాయలను ఆమోదిస్తూ, జంటనగరాలనుండి ప్రభుత్వానికి అమ్మకంపన్ను ద్వారా లభించే ఆదాయంలో 10శాతం కార్పొరేషన్‌కు కేటాయించాలని కార్పొరేషన్ కోరింది.

మోటారు వాహనాలపై ప్రభుత్వం వసూలు చేసే పన్నులో 90 శాతం కార్పొరేషన్‌కు కేటాయించాలని ఈ సమావేశం కోరింది.

ఖర్చు పద్దులో కూడా పర్వపర్వ సమావేశం కొన్నిముఖ్యమైనమార్పులు చేసింది.

బడ్జెట్ చర్చలు మొదట నుండి చివరి వరకూ చాలా ప్రశాంతంగా జరిగాయి. పురిపాలనను అభివృద్ధి పరచి దుబారాను వీలయినంతగా తగ్గిస్తూ ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగానే అందరూ ప్రసంగించారు.

పాత బస్తీలో కొన్ని హాలు నిర్మించాలని. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు జరపాలని ప్రతిపక్షాలు కోరగా సమావేశం అంగీకరించినది. కొన్ని హాలు నిర్మాణానికి లక్ష రూపాయలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రెండు లక్షలు ఖర్చు చేయడానికి సమావేశం అంగీకరించింది.

కొన్ని ఉన్నతాధికార ఉద్యోగాల స్థాయిని పెంచడానికి కొన్ని నూతన ఉద్యోగాలు సృష్టించడానికి నిరాకరించి 30,000 రూపాయలు ఈ సమావేశ మిగిల్చింది.

## శాసనమండలిలో బడ్జెట్ చర్చకు కొత్త పద్ధతిలో సమాధానాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఈ సంవత్సరం రాష్ట్ర శాసనమండలిలో బడ్జెట్ పైజరిగే సాధారణచర్చకు సమాధానమివ్వడానికి కొత్త పద్ధతి నవలంబిస్తారు.

బడ్జెట్ పై చర్చతరువాత ప్రతిమంత్రి తన శాఖకు సంబంధించిన ప్రత్యేకాంశాలకు సమాధానాలు చెబుతారు ఆ తరువాత ముఖ్యమంత్రి సమాధానమిస్తారు. శాసనమండలి కార్యక్రమ నిర్వహణ సలహా సమితి నేటి సమావేశంలో ఈ విధంగా నిర్ణయించినది.

బడ్జెట్ ప్రతిపాదనలపై శాసనమండలిలో చర్చ ఫిబ్రవరి 20 నుండి 24 వరకు జరుగుతుంది.మంత్రులు 27వ తేదీన సమాధానమిస్తారు.

## తిరిగి 19వ తేదీన అసెంబ్లీ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

రాష్ట్రఅసెంబ్లీ నేడు బడ్జెట్ సమర్పణతర్వాత వాయిదాపడినది. అసెంబ్లీ తిరిగి ఫిబ్రవరి 19వతేదీ మధ్యాహ్నం 3గంటలకు సమావేశమవుతుంది.

## భద్రతామండలి సమావేశం వాయిదా

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 15

నైరుతి ఆఫ్రికాపై పరిశీలన జరిపే నిమిత్తం నిన్న జరగవలసిన భద్రతామండలి సమావేశం వాయిదా పడినది. ఈ విధంగా వాయిదా పడడం ఇది రెండవపారి.

సమావేశ తేదీ నిర్ణయానికి వివిధ దేశాలప్రతినిధులలో అధ్యక్షుడు సంప్రతింపులు జరుపుతున్నారు.

తీర్మాన ముసాయిదాపై అంగీకారం కుదరలేదని అభిజ్ఞవర్గాలుచెబుతున్నాయి.

## పట్టాలు దాటుతూ రైలుక్రింద పడి 17 మంది యాత్రికుల మరణం

### బీహార్‌లోని లఖీసరాయ్‌వద్ద దుస్సంఘటన

పాట్నా ఫిబ్రవరి 15 (యు. ఎన్. ఐ., పి. టి. ఐ) ఇక్కడికి 80 కిలోమీటర్ల దూరంలో నున్నలఖీసరాయ్‌వద్ద నిన్నరాత్రి ఢిల్లీ-హౌరా ఎక్స్‌ప్రెస్ రైలు జనసమూహాన్ని చీల్చుకొంటూ పోయిన ఫలితంగా 17మంది మరణించారు. మరో 12మంది గాయపడ్డారు.

13 మంది అక్కడికక్కడే మరణించారు. మరో నలుగురు తరువాత ఆసుపత్రిలో మరణించారు.

గాయపడిన వారిలో ఐదుగురిని లఖీసరాయ్ ఆసుపత్రిలోనూ, మిగతా ఎనిమిదుగురిని జమాలీపూర్ రైల్వే ఆసుపత్రిలోనూ చేర్చారు.

వీరిలో ముగ్గురి పరిస్థితి తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

నూహ పూర్ణిమ సందర్భంగా గంగానదిలోని సిమేరియా ఘాట్ వద్ద స్నానాలు చేయడానికి వెళ్ళిన యాత్రికులు తిరిగివస్తూండడంవల్ల లఖీసరాయ్ వద్ద చాలామంది ప్రజలు చేరినట్టు తూర్పురైల్వేలోని దీనాపూర్ మండల కంట్రోల్ రూమ్‌కు అందిన సమాచారం తెలుపుతున్నది. లఖీసరాయ్ స్టేషన్ మండి సిల్దా-గయ ప్యాసెంజర్ రైలు వెళ్ళిపోగానే, కియుల్ జంక్షన్ మండి వచ్చిన ప్రత్యేక రైలులో ఎక్కడానికై జనం రైలుపట్టాలు దాటడానికి ప్రయత్నించారు.

ఈ లోగా ఢిల్లీ-హౌరా ఎక్స్‌ప్రెస్ రైలువచ్చి ఈ జనసమూహం మధ్య నుండి దూసుకుపోయింది.

ఈ ప్రమాదం ఫలితంగా ఈ ఎక్స్‌ప్రెస్ రైలుమీ లఖీసరాయ్ స్టేషన్‌లో కొంతసేపు ఆపివేశారు.

మృతుల దేహాలను గుర్తుపట్టడానికై లఖీసరాయ్ స్టేషన్‌లో ఉంచారు.

దీనాపూర్ మండి ఒక సీనియర్ రైల్వే అధికారి ఇతర అధికారులను, వైద్యబృందాన్ని వెంటబెట్టుకొని ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్ళారు.

లఖీసరాయ్‌లో ఇటువంటి ప్రమాదమే ఒకటి1966 అక్టోబరీలో జరిగింది. అప్పుడు దసరా ఉత్సవాల సందర్భంగా రైలు పట్టాలు దాటుతున్న జనం మధ్యనుండి ఒక ప్యాసెంజర్ రైలు దూసుకు పోయింది దాని ఫలితంగా చాలా మంది మరణించారు.

### స్టేషన్‌పై దాడి

లఖీసరాయ్ స్టేషన్‌పై నేటిఉదయం సుమారు 15 వేలమంది ప్రజలు దాడి చేశారు. ఈ జనం పడమటి కేబిన్‌ను ధ్వంసం చేశారు. సెలిక్ మ్యూనిక్ సేవల్లు పనిచేయకుండాచేశారు. ఈ జనం ఇంకా రైలుమార్గంపై నే బైఠాయించిఉన్నారని రాష్ట్ర పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం తెలుపుతున్నది.

గత రాత్రి జరిగిన ప్రమాదంపట్ల ఈజనసమూహం నిరసన తెలియజేసింది.

లఖీసరాయ్ స్టేషన్ మీదుగా నేటి ఉదయం 9 30 గంటలమండి రైళ్ళు పోవడం లేదని పోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీటి. వాధ్ చెప్పారు.

లక్షలాది ప్రజలు కోరుచున్న
సిగరెట్
మీరు అలసటగా ఉన్నను
నిరుత్సాహంగా ఉన్నను
'గోల్‌కొండ'
సూపర్
మీకు వెంటనే బలపట ఏర్పడి ఉత్సాహవంతులుగా చేయును
*మేలురకమైన పొగాకుతో తయారుచేయబడినది
22 పైసలు
ఒక ప్యాకెట్
GOLCONDA SUPER CIGARETTES
THE HYDERABAD CIGARETTE FACTORY HYDERABAD-DECCAN
తయారుచేయువారు:
ది హైదరాబాదు టక్కన్ ఫ్యాక్టరీ
(స్థాపితం: 19[illegible])
మసీరాబాద్ హైదరాబాద్
ఫోన్ 32148
(Sons)

## పంచాంగం

శుక్రవారం - ఫిబ్రవరి, 16

స్వస్తిశ్రీ చాంద్రమాన పరం గవాయన సంవత్సర మాఘ కృష్ణ విదియ ఉదయం గం. 8-45 నిం॥ వరకు తదుపరి తదియ పుబ్బ ఉదయం గం.8-00నియ వరకు తర్వాత ఉత్తర వర్జ్యం మధ్యాహ్నం గం.2-47 నిం॥ నుండి గం. 4-17 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ. ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ. వ్రెక్యులేషన్‌కూ కీడారంగ సంబంధ విషయములకూ, బంధుమిత్రులనుండి పోయా పేడకూ శుభము.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధవిషయములకూ సంగీత, నాట్య, చలన చిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ. వ్రెక్యులేషన్‌కూ. బహిరంగసభలకూ శుభము.

వ్యాపార రంగం:-వెండిబంగారములు. నూనెలు. నూనెగింజలు,స్టాకులు. షేర్లధర హెచ్చును, వ్రత్తి. జనవహార యథాతథముగాను ఉండు.

ఆంధ్ర భూమి

శుక్రవారం, 16 ఫిబ్రవరి 68

## రాష్ట్ర బడ్జెటు వెలుగునీడలు

**రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి (ఆయన ఆర్థికమంత్రి కూడా) నిన్న చేసిన బడ్జెట్ ప్రసంగం అన్ని కోణాలనుంచీ ఆసక్తికరంగా ఉన్నది. దానితో పాటు అందజేసిన "బడ్జెట్ సంగ్రహ స్వరూపం" అనే కరపత్రము కార్యదర్శి సిద్ధపరచిన సూటిమైన వివరణాత్మక నివేదిక కూడా అన్ని కోణాలనుంచీ ఆసక్తికరంగా ఉన్నాయి**

**మనరాష్ట్రం ఆర్థికపరిస్థితి మెరుగవుతున్నదా లేదా అన్నది సందేహాస్పదమైన విషయం. ఒకవిధంగా మెరుగవుతున్నది. మరోరకంగా అవటంలేదు. ఈ విషయంలో ఉన్న సౌలభ్యం ఏమిటంటే ఎవరికి ఇష్టమైన అభిప్రాయాన్ని వారు ఏర్పరచుకోవచ్చు. ఈ రెండు అభిప్రాయాలు కూడా సరియైనవే నని సోపపత్తికంగా రుజువుచేయడానికి తగిన గణాంకవివరాలు అందులోనే ఉన్నాయి.**

ముఖ్యమంత్రి ప్రసంగపు ముద్రిత ప్రతిలో 17వ పేజీలో ఒక పేరాను ఇక్కడ ఉదహరించవలసి ఉన్నది. దానిలో ఇలా ఉన్నది :

"1967—68 63 లక్షల రొక్కపు తరుగుతో ప్రారంభమై 2 కోట్ల 56 లక్షల రొక్కపు తరుగుతో ముగుస్తుందని అనుకుంటున్నాము. రెవెన్యూ, కర్చు, పెట్టుబడి - నియోగం, ఋణాలు, అడ్వాన్సులు, అప్పు, డిపాజిట్ వగైరా పద్దులదృష్ట్యా 1968—69 సంవత్సరం 18 కోట 7 లక్షల రొక్కపు తరుగుతో ముగియవచ్చు. ఇందులో కొంతభాగం ఇదనపుపన్నుల ద్వారా భర్తీ అవుతుంది. ఇక మిగతా మొత్తం ప్రస్తుతానికి అలాగే ఉండవలసి ఉన్నది.

ముక్తసరిగా చెప్పాలంటే వెనకి మొత్తం తరుగు 18కోట్ల 7 లక్షలు ఉంటుంది ఇందులో కొంతభాగం అంటె ఎంత భాగమో నిర్దిష్టంగా తెలియదన్నమాట.

అదనపు పన్నులద్వారా సేకరించదలచిన మొత్తం ఎంత ఉంటుందో తెలపడంలో ఇబ్బందులు ఉన్నాయేమో! అలాగే ఏయే పరుకులు, వస్తువులు లేక సౌకర్యాలపై ఈ అదనపు పన్నులు విధిస్తారో ఆ విషయంకూడా తెలపకుండా వదిలేశారు అంటె ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపన్ను చటాన్ని సవరించడంద్వారా లభించబోయే ఆదాయాన్ని ఇంకా లెక్కకట్టవలసి ఉన్నదని భావించవలసి ఉంటుంది.

లేక మరికొన్ని పన్నుల ప్రతిపాదనలు రానున్నాయేమో! అయినప్పటికీ బడ్జెట్ ప్రసంగంలో ఈ విషయాలన్నిటినీ సూచించే పత్రాంపదాలన్ని పాటించి ఉండవలసినది వీటిని గురించి తెలుసుకునే హక్కు ప్రజలకు ఉన్నది

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థంచేసుకోడానికి తోడ్పడే ముఖ్యాంశాలను కొన్నిటిని ఇక్కడ పేర్కొనడం అవసరం. రాష్ట్రప్రభుత్వ రుణభారం 1959 60లో 184 కోటు ఉండగా 1967-68 లో సవరించిన అంచనాల ప్రకారం 593 కోటుకు పెరిగినది 1968 69 బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ రుణభారం 605 కోటు ఉంటుంది.

దీని ప్రాముఖ్యాన్ని అర్థంచేసుకోవాలంటే 1968 69 బడ్జెట్ అంచనాలలో రాష్ట్రప్రభుత్వం మొత్తం రెవెన్యూ 199 కోటు మాత్రం ఉన్నదని గుర్తుచేసుకోవాలి.

మరో అప్రతిష్టాదాయకమైన అంశం ఉన్నది అదేమిటంటే ఇతర రాష్ట్రాలవలెనే మన రాష్ట్రంకూడా ప్రణాళికాపథకాలు, ప్రణాళికేతర పథకాల అమలుకు కేంద్రంనుండి సహాయం పొందుతున్నది 1957 58లో లభించిన ఋణాలు 27 కోట్ల 54లక్షల మేరకు ఉన్నాయి వాటిలోనుండి 12 కోట్ల 28 లక్షలు తీరిగి చెల్లించారు 1968 69 బడ్జెట్‌లో ఈ ఋణమొత్తం 52 కోట 96 లక్షల మేర ఉంటుందని తీరిగి చెల్లించిన మొత్తం 45 కోట్ల 91 లక్షలు ఉంటుందని చూపారు

అంటే ఈ పద్దుకింద తీరిగి చెల్లించిన మొత్తాలు పోగా 7 కోట 70 లక్షల ఋణం మిగులుతుంది అంటే పాతరుణాల చెల్లింపులకోసం క్రమక్రమంగా పెద్దమొత్తాలను రుణంగా తీసుకోవలసి వస్తున్నది.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో 53 కోట రూపాయలు కేంద్రసహాయంగా లభిస్తుందని దీనిలో 4 కోట 31 లక్షలు గ్రాంటుగా లభిస్తుందని తెలిపారు. కాని కేంద్ర ఆర్థిక పరిస్థితి కూడా కష్టంగానే ఉన్నందున ఈ మొత్తం తగ్గిపోవచ్చు పైగా ఇంతవరకు ఫలానా మొత్తం ఇస్తామని కేంద్రం ఖరారుగా ఏమీ చెప్పలేదు.

ఆచరణ సాధ్యమా కాదా అన్నమాట ఎలాఉన్నా ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగంలో ప్రతిపాదించిన వివిధ సంక్షేమ పథకాలు ప్రశంసనీయమైనవని అంగీకరించక తప్పదు అందులో ఒకటి సెకండరీస్థాయి వరకు బాలురకు కూడా ఉచిత విద్యా సౌకర్యం కల్పించడానికి సంబంధించినది ఇది సాహసోపేతమైన వేలాదిమంది సంరక్షకులకు సంతోషాన్ని కలిగించే పథకం

బలహీనమైనవర్గాలకు తోడ్పడాలన్న ముఖ్యమంత్రి ఆదురాను తెలపే మరో అంశం హరిజన, గిరిజన విద్యార్థులకు గృహవసతి కల్పనకు ఉద్దేశించిన పథకం. స్థలంతోపాటు వంద రూపాయల నగదు మొత్తంకూడా ఇవ్వజూపారు రాష్ట్ర ఆర్థికపరిస్థితిని దృష్టిలో ఉంచుకొన్నప్పుడు అమాత్రమైనా ఇవ్వజూపడం హర్షించదగినదే

అలాగే ఇక్కడ పేర్కొనవలసిన అంశాలు మరికొన్ని ఉన్నాయి.

రాష్ట్ర రాజధాని మునిసిపల్ కార్పొరేషన్ సహాయక గ్రాంటును 9లక్షల నుండి 20 లక్షలకు పెంచారు ఈ హెచ్చింపు చాలా ఉదారంగా చేశారు. దీనివల్ల నగర ప్రజలకు కొంతమేరకైనా సౌకర్యాలు లభిస్తాయి.

బడ్జెట్‌లో ముగింపు వాక్యాలు రాష్ట్ర పరిస్థితిని దాపరికం లేకుండా తెలుపుతున్నాయి. ప్రణాళిక పరిణామం కుంచించుకుపోతున్నది. కాని చేయగలిగినదేమున్నది?

# అసెంబ్లీలో ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

సమకూరింది. విద్యుచ్ఛక్తి ఉత్పాదన శక్తి 800 మెగావాట్లకు పెరిగింది. పలితంగా పట్టిష్ఠమైన వనరులు సర్వదిన విద్యుత్ శక్తి పెంపుదలకు ఇవి ఉపకరిస్తాయి ఇదివరకే పేర్కొనదగిన వసతులను విని యోగించుకునేందుకై, మన పెట్టుబడులను విస్తరించుకోవలసి ఉంటుంది కొత్తవాటిని పెట్టుబడులు పెట్టుకోటం కన్నా ఇదిమంచిది. ఈవిధంగా రాష్ట్రపు మొత్తం ఆర్థికస్థాయి పెరుగుతుంది. అలాగే రాష్ట్ర ఆదాయమూ పెరుగుతుంది.

వివిధ ప్రణాళికా పథకాలనుఅమలు జరిపే వివిధ సంస్థలు చేస్తున్న పనిని సమీక్షించే దుకుగాను. ఇప్పటి ప్రధాన కార్యదర్శి శ్రీయుతులు రాజు అధ్యక్షతన ఒక సంఘం నియమించబడింది ఈ సంఘం చేసిన ముఖ్యమైన సిఫార్సుల్లో కొన్ని: ఆర్థికాభివృద్ధిని దోహదపరచటం ప్రథమ కర్తవ్యంగా ఉండేట్లుగా జిల్లా పరిపాలనను తీర్చిదిద్దటం: జిలాపరిషత్తు అధ్యక్షుడు. కలెక్టరు పక్షులుగాఉండే జిలా అభివృద్ధి సంఘాలను ఏర్పరచటం; జిల్లాలో ఆర్థిక అభివృద్ధిని సాధించవలసిన బాధ్యతను నిష్కర్షగా వారికి కట్టబెట్టటం; వ్యవసాయ ఉత్పత్తికి ప్రధానంగా కావలసిన వసతులను. అంటె పరపతి వగైరా సౌకర్యాలను సమకూర్చే విషయంలో వ్యాపార కలెక్టరు పై నే ఉండాలి. కాబట్టి ఈ సవిధికాలన్నిటికి జిల్లాస్థాయిలో కలెక్టర్ అధిపతిగా ఉండాలి. ఈసిఫారుసులను గౌరవ పభ్యులు పరిశీలించిన సందర్భగా గుర్తుచేసున్నాను. జిలా అభివృద్ధి సంఘాలు ఇప్పుడే ఏర్పాటు చేయబడి . వచ్చే ఖరీఫ్ పంట తరువాతికి కావలసిన వ్యవసాయ కార్యక్రమాలను ఈసంస్థలిప్పుడు తయారుచేస్తున్నాయ్ ఒక్కొక్క సమితి ప్రాంతాన్ని కార్యరంగంగా పరిగణిస్తారు.

### వ్యవసాయం

వ్యవసాయరంగంలో అధికోత్పత్తిని సాధించేందుకై రూపొందించిన కొత్త విధానంలోని ఒక ముఖ్యాంశం- 1966-67 లో ఎక్కువ రాబడినిచ్చే రకాలను ప్రవేశపెట్టడం. 1967-68 ఖరీఫ్. రాబీ తరువాతలోపు 9 లక్షల ఎకరాలకు వగైరా పరిపాలనయ్యే ప్రాంతంలో ఈకార్యక్రమం అమలు జరుగుతుంది. వచ్చేపంట పనులాల్లో ఇంకాపిస్తారంగా. ఒక్కవరివైరు విషయంలోనేకాక, జవార్, బాజ్రా మొక్కజొన్నపైర్ల విషయంలోకూడా లక్షలకొద్ది ఎకరాలలో ఎక్కువదిగే రకాలు ప్రవేశపెట్టబడుతై.

పొడుగుపత్తిని పండించేందుకై ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టబడిన పథకాలవలన ప్రోత్సాహకరమైన ఫలితాలు లభిస్తూవున్నాయి: తుంగభద్ర ప్రాజెక్టు కర్నూలు పథకం కింద పీలలండ్ పత్తిసాగు ఎంతో ఆశాజనకంగావుంది అలాగే మరొకరకం పి. 216 ఎఫ్. కూడా డెల్టా ప్రాంతాల్లో త్వరితంగా వ్యాపిస్తోంది

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టబడిన లెగాల్ జమునుపొగు కూడా ప్రోత్సాహకరంగా వుంది తక్కువ కాలంలో ఫలించే హెచ్ సి. 6వ రకం అముదపు విత్తనాలు రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రూపొందినవి. ఈకార్యక్రమాన్ని విస్తృతం చేయటంకూడా జరుగుతోంది.

## పోచంపాడు ప్రాజెక్టుకు మూడుకోట్లు కేటాయింపు

నీటిపారుదల రంగంలో కూడా రాష్ట్రం క్రమబద్ధంగా పురోగమిస్తున్నది

నాగార్జునసాగర్ జలాశయ నుంచి కాలువలోకి నీరువిడుదల గతఆగస్టు 4వ తేదీన ప్రారంభమైంది. పథకాన మంత్రి ప్రారంభోత్సవం చేశారు ఇప్పటి వరకు 5.83 వేల ఎకరాల ప్రాంతం సాగులోకి తెలబడింది కాగా. కృష్ణా డెల్టా ప్రాంతంలో 7లక్షల ఎకరాల ప్రాంతానికి ఈ రెండవపంట తరణంలో నీరు లభిస్తుంది

దీని పై 1967.68లో 12కోటుఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. 1968 69లో సూచించిన కేటాయింపు ఎనిమిదిన్నర కోటు మాత్రమే ఉంటుంది ఈ పరిమితమైన కేటాయింపు ఫలితంగా అదనంగా కుడికాలవ కింద 80 వేల ఎకరాలకు, ఎడమ కాలవ కింద 20 వేల ఎకరాలకు 1968 జులై నాటికి నీరు లభిస్తుంది నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మాణం 1969-69లో పూర్తి అవుతుంది.

పోచంపాడు ప్రాజెక్టు పని ఇంకా త్వరితంగా కొనసాగుతుంది. ఇందుకని 1968-69 సంవత్సరానికి 3.0 లక్షలు కేటాయించబడినది 1967-68లో 160 లక్షలు కేటాయించబడినవి.

పని జరుగుతున్న మిగతా ముఖ్య ప్రాజెక్టులు-తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలవ పథకం గుంటూరు కాలవ పథకం. తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలవ ప్రస్తుత కేటాయింపు 55 లక్షల 65 వేలు ఈ మొత్తాన్ని 1968-69లో 146 లక్షలకు పెంచాలని అనుకుంటున్నాం. గుంటూరు కాలవ పథకానికి 1968-69 కేటాయింపు 15 లక్షలు ఉంటుంది.

లాభ పొందే రైతులను దృష్టి ముందుగానే విరివాలు సేకరించి ప్రాజెక్టులు-గోదావరి బ్యారేజ్ యేలేరు జలాశయ పథకం, నిజాం సాగర్ అభివృద్ధి పథకం గోదావరి బ్యారేజ్ విషయంలో విరివాలు కొనసాగుతున్నవి. ప్రతిచోట మెదిమిగతా రెండు పథకాల విషయంలో కూడా త్వరలో ప్రకటించటం జరుగుతుంది.

పంటకాలువ ప్రాజెక్టులో ఒక భాగమైన నేరడి బ్యారేజ్ అతి ముఖ్యమైన పథకం. నిటిపారుదల ప్రాజెక్టు. దీని విషయంలో అప్పుడే ప్రాథమిక కార్యక్రమాలు అమలు జరుగుతున్నవి. కేంద్ర ప్రభుత్వ అనుమతికోసం ఎదురు చూస్తున్నాం.

### ఇంజనీర్ల తొలగింపు

డబ్బు తగినంతగా లేనందువలన కొన్ని నిటిపారుదల ప్రాజెక్టుల విషయంలో పని వేగాన్ని తగ్గించక తప్పలేదు ఈ సందర్భంలోనుండి దృష్టిగోచరమైన విషయమేమిటంటె చాలామంది ఇంజనీర్లు ఉద్యోగాలను తమ వెయ్యాల్సిరావడం అయితేదీని మళ్లీ లాభసాటిగా నియోగించేందుకుగాను వచ్చే సంవత్సరాలలో అమలు జరిగే ప్రాజెక్టుల పరిశీలనను పారంభించాలని అనుకుంటున్నాం. అలాగే ఇప్పుడు కొనసాగుతున్న ప్రాజెక్టుల చివరి దశలకు సంబంధించిన అంచనాలను వివరాలతో తయారుచేయించాలని అనుకుంటున్నాం, ఇలాచేస్తే, మన ఆర్థిక వనరుల వెసులుబాటు దృష్ట్యా ఆలస్యాలు కాకుండా ఈ కార్యక్రమాలను అమలు జరుపవచ్చు. రాష్ట్రరంగంలోగాని, కేంద్ర రంగంలోగాని, నాల్గవ ప్రణాళికలో ప్రారంభమయ్యే పథకాలను గురించి పరిశీలన జరుగుతుంది.

### విద్యుచ్ఛక్తి

శ్రీశైలం ప్రాజెక్టునని చురుగ్గా సాగుతోంది నది మధ్యలోగావుతున్న చోట కాఫర్ డామ్‌ను కట్టే విషయంలో పెద్ద ఇంజినీరింగ్ సమస్య ఏర్పడింది. ఇందుమీదుగు 40 అడుగుల లోతుగా వున్న నీళ్ళలో కాఫర్ డామ్‌ను జయప్రదంగా నిర్మించిన మన ఇంజనీరింగ్ దళానికి నేను ఈ సందర్భంలో అభినందిస్తున్నాను.

విద్యుచ్ఛక్తి లోటు ఆర్థిక పరిస్థితి మెరుగై. వినియోగదార్లకు ఇవ్వక్కువ సౌకర్యాలు లభించగలవన్నభావం చాలామందికు నెరవేరింది. ప్రస్తుత సంవత్సరం మొత్తం ఆదాయం సుమారు 26 కోట్లుంటుంది. ప్రస్తుత సంవత్సరం ఆదాయం 18 కోట్లు. వచ్చేసంవత్సరం ఆదాయం 28 కోట్ల 60 లక్షలకు పెరగవచ్చు నిర్వహణ ఖర్చు గత సంవత్సరం 70 శాతం వుండగా. ఈ సంవత్సరం 49 శాతం వుంది. వచ్చే సంవత్సరం 44 శాతానికి తగ్గిపోవచ్చు అఖిల భారత స్థాయిలో నిర్వహణ ఖర్చు 45 నుంచి 50 శాతం వరకూ వుంటోంది అందుకు తగట్టుగా వుంటుంది ఇక్కడ కూడా. గత సంవత్సరం 9 వేల పంపు సెట్లకు. ఈ సంవత్సరం 20 వేల పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి లభించింది. ప్రస్తుత సంవత్సరం పెట్టుబడి 28కోట్లు 14లక్షలు 1968-69 కేటాయింపు 30 కోట్లు పంపు సెట్లకు ప్రసార సౌకర్యాలను బలపరచటానికి తగుమొత్తం కేటాయించబడుతుంది.

మూడవ ప్రణాళిక ముగింపువాటికి మొత్తం స్థాపితశక్తి 2992 మెగావాట్లు మొత్తం స్థాపితశక్తి ఇప్పుడు 6992మెగావాట్లకు పెరిగింది. ఎగువ సీలేరు రెండవ విభాగం కూడా త్వరలో పనియోగంలోకి రావటతో. మొత్తం స్థాపితశక్తి 662 మెగావాట్లకు పెరుగుతుంది. వరంగల్ ద్వారా డబుల్ సర్క్యూట్ 132 కె.వి. లైనుతో కొత్తగూడెం హైదరాబాద్‌తో జతపరచబడి మహబూబ్‌నగర్‌కు 132 కె.వి. లైన్ వచ్చే పదాది పూర్తి అవుతుంది. గాజువాక వద్ద సబ్-స్టేషన్ కూడా నినియోగంలోకి వస్తుంది హైదరాబాద్‌కు మరొక విద్యుత్ సరఫరా ఉండేదుకు గాను. నాగార్జున సాగర్ 132 కె.వి. లైన్‌తో జతపరచబడింది. ఇటువంటి పనులకు. పరిపర తెలంగాణా జిల్లాలకు విద్యుచ్ఛక్తిసరఫరాను స్థిరపరచటానికి గాను 75 యం.వి.ఎ. ట్రాన్స్‌ఫార్మర్ ఒకటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబడింది.

## గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా పథకం క్రింద రుణ సేకరణ

గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణను వేగిరపరచటానికి గాను, ఒక పథకం రూపొందించబడింది. విద్యుచ్ఛక్తి కావలసిన వారిమంచి అంచనాఖర్చులో కార్యాలభాగాన్ని ఋణరూపంలో వసూలు చేయటం జరుగుతుంది. ఈ యేడాది 20 వేల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి లభించింది. వచ్చే యేడాది 30 వేల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తిని సమకూర్చాలని ఉద్దేశించబడింది.

తెలంగాణా మిగులుధనంలోంచి అదనంగా ఒక కోటి రూపాయలు తెలంగాణా గ్రామీణ విద్యుచ్ఛక్తికై 1968-69లో కేటాయించబడుతాయి. మిగతా రంగాలలో తెలంగాణాలో వాటి మిగులులోంచి ఖర్చు అయ్యే కోటి 80 లక్షల మొత్తం ఖర్చు అవుతుంది.

### పరిశ్రమలు

50 కోటు ఖర్చు అయ్యే కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరికి విశాఖపట్నంలో డిప్యూటీ ప్రధాన మంత్రి 1967 డిసెంబర్ 10వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ ఫ్యాక్టరి పూర్తికలోపల పని ప్రారంభిస్తే. రాష్ట్రంలో ఎరువుల సప్లయి పరిస్థితి మెరగవుతుంది

రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సంస్థల్లో అణుశక్తి విభాగం త్వరితగతిన పనిచేస్తోంది. అణురియాక్టర్లకు కావలసిన సమస్యాత్మక విషయంలోనూ, ఎలెక్ట్రానిక్ పరికరాల విషయంలోనూ ఉత్పత్తికై విభాగాల చేర్పరచే పని చురుగ్గా సాగుతోంది. విశాఖపట్నంలో కెపెర్ వెసెల్స్ ఉత్పత్తికి గాను ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టు పని ప్రారంభమైంది. బాల్, రోలర్ బేరింగ్స్ ఉత్పత్తికై ఒక కేంద్రాన్ని ఏర్పాటుచేసే పథకాలను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ రూపొందిస్తోంది. ఇవి పూర్తి అవుతున్నయ్. ఖర్చు 8 కోటు 60 లక్షలు ఉంటుంది హాంగరీ సహకారంతో గాజు పాత్రలను తయారుచేసే ప్రాజెక్టును అనుమతి జరిపేందుకుగాను. కేంద్ర ఆర్థిక సంస్థలనుంచి తగిన సహాయం లభించగలదు.

కడప జిల్లాలో పిసి బెల్టాస్ పరిశోధనను ఆంధ్రప్రదేశ్ ఖనిజ కార్పొరేషన్ ప్రారంభించింది. పశ్చిమగోదావరి జిలాలోని ద్వారక తిరుమలవద్ద కేలిసిగేస పాంట్‌ను కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు ఈ కార్పొరేషన్ మూడున్నర లక్షల టన్నుల బాక్సైట్ ఎగుమతి చేసింది. కోటి 7లక్షల విదేశీ మారక ద్రవ్యం లభించింది

### ఖనిజ నిక్షేపాలు

రాగి నిల్వలు గుంటూరు జిల్లాలోని అమ్రగుండాల ప్రాంతంలో రాగి నిల్వల నిక్షేపాలను గురించి వివరంగా పరిశీలన జరుగుతున్నది

బంగారం నల్లకొండ, ధూళికొండ మండలాలలో సమారు 14 మిలియన్ టన్నుల ముడి ఖనిజం రాగి ఇదివరకే కనుగొనబడినవి ప్రిలిమినరీ పని చురుగ్గా సాగుతోంది.

రాగి:-కర్నూలు జిల్లాలోని గాని ప్రాంతంలో రాగి నిక్షేపాలను అంచనా వేయటం

1968-69లో ఇక్కడ లోతుగా డ్రిల్లింగ్ జరపబడుతుంది

నీలం తుత్తునాగం:-కడప కర్నూలు జిల్లాలో నెలమట్టం ప్రాంతంలో నీలం. తుత్తునాగం నిక్షేపాలను అంచనా వేయటం

నిక్షేపాలతుదిఅతిచవాకగానూ డ్రిల్లింగ్ ఇంకా కొనసాగించబడుతుంది.

బంగారం:- అనంతపురం జిల్లాలోని రామగిరి బంగారపుక్షేత్రంలో బంగారపు డ్రిల్లింగ్. ఖనిజ పరిశోధన:

యేసమాన గనిలో మొత్తం 400 మీటర్ల పొడవున ఖనిజం రెండవ స్థాయిలో ఏర్పాటుచేయబడినది. నగటున ఒక మీటరు వెడల్పు మేరలో టన్నుకు 5 గ్రాముల బంగారం వుంటుంది. యేసమాన గనిలోని వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ను ఏర్పాటుచేయాలని అనుకుంటున్నాం. దాని మొత్తం వాటాధనం 2 కోటు వుంటుంది ఇదులో 51 శాతాన్ని రాష్ట్రప్రభుత్వం మిగతా 49 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చగలయ్. ఇప్పుడు వెంటనే పనికూర్చిన వాటాధనం 60 లక్షలు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వపు వాటా 30 లక్షలు: కేంద్ర ప్రభుత్వపు వాటా 30 లక్షలు. వ్యవసాయ యంత్రాలను పనిముట్లను పరికరాలు వగైరాలను ఈ సంస్థ క్రయవిక్రయాలు చేయటతోపాటు. వ్యవసాయదార్లకు సరసర ధరలకు యంత్రాలను కిరాయిపద్ధతిన సప్లై చేస్తుంది. ట్రాక్టరు. పవర్-టిల్లర్లు తవ్వకపు యంత్రాలు వగైరాలాంటి దిగుమతి అయ్యే యంత్రాలను కేంద్రప్రభుత్వం ఈ సంస్థకు కేటాయిస్తుంది. జీడిపప్పు బియ్యం, పత్తి, పొగాకు, వెరుశనగ, పళ్ళు కూరగాయలు వగైరాల తయారీ పరిశ్రమల్లాంటి వ్యవసాయ పరిశ్రమలకు కూడా ఈ సంస్థ కృషి విస్తరిస్తుంది.

## దేశసమైక్యతకు అనుగుణంగా భాషాసమస్య పరిష్కారం

త్రిభాషా సూత్రం ప్రకారం. ప్రతి విద్యార్థి ఆంగ్లం, హిందీ, తన మాతృభాష. ఈ మూడు భాషలను నేర్చుకోటం అవసరం. ఈ సూత్రం మన రాష్ట్రంలో ఏడేళ్లకు పైగా అమలులో వుంది. ఈ సూత్రాన్ని అమలు జరపటంలో కొద్ద ఇబ్బందులేమీ తటస్థించలేదు. కాని ఇటీవల పార్లమెంటు తీర్మానం ఫలితంగానూ. కొన్ని రాష్ట్రాలవలంబిస్తున్న దృక్పథం ఫలితంగానూ ఈ త్రిభాషా సూత్రాన్ని అమలు జరపటం ఇబ్బందిగా వేస్తుంది. జాతీయ సమైక్యాన్ని భద్రపరచుకోవలసిన అవశ్యకతను మనస్సులో పెట్టుకొని ఈ సమస్యను పరిశీలించి. తగు విధంగా పరిష్కరించాలని వినయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను

కళాశాలలో క్రమంగా తెలుగుపై బోధనా భాషగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇక పరిపాలనా విషయంలో కూడా సుమారు 25 శాతంలో జిలాలు రాష్ట్రాయి వరకు తెలుగు భాషను వాడాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. క్రమంగా ఇదికూడా విస్తరింపబడుతుంది.

వరంగల్ గుంటూరు. అనంతపురం నగరాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలు మూడు ఏర్పాటు చేయబడినై. ఒక్కొక్క దానికి అయ్యే ఖర్చు 25 లక్షలు ఉంటుంది

### సహకార రంగం

1966 67లో సహకార సంఘాల ఉత్పత్తికి సహకూర్చిన ధరం 17కోటు ఉంటుంది ఈ యేడాది 26 కోట కు పెరగవచ్చు యేడాది 41 కోట కు పెరుగుతుంది దీన్ని జిలాలకు ఆర్థిక సహాయం కూడా 1966 67లో 11 కోటు వుంటే 1967 68లో 15 కోటు వుంది 1968-69లో ఇది 20 కోట కు పెరుగుతుంది. వ్యవసాయిక రంగానికి కార్పొరేషన్ సహాయం చేయవలసిన పాఠశాలవృద్ధి పథకాలను సిద్ధంగా ప్రారంభించటం జరుగుతోంది.

హైదరాబాద్‌లోని మూసారి బజార్ బాగా పేరు సంపాదించుకుంటోంది. ఇప్పుడు రోజువారి అమ్మకం 88,000లు దాకా వుంది. ధరలమదుపులో పెచ్చెదుకై మరికొన్ని ముఖ్య పట్టణాలలో కూడా ఇదేవిధంగా సూపర్ బజార్లను ఏర్పాటు చేయాలని ఉంది. కనగపన్ను జవార్ లాంటి ముఖ్యవస్తువులను సేకరించటానికి ప్రభుత్వం నిశ్చయించింది- వస్తువు సన్నగిలే వేళల్లో సేకరణ వర్గాల వారికి వీటిని సప్లయి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

### భూమి కేటాయింపు

బంజరుభూముల విషయంలో భూమి లేని పేదవారికి 1967లో లైసెన్సుల్లో ఒక లక్షమందికి పైగా పట్టాలుమంజూరు చేయబడినవి. మిగతావాటి పనికూడా వచ్చే నెలల్లో పూర్తి అవుతుంది.

షెడ్యూల్డు జాతులవారి నుంచి ఇతరులు తీసుకున్న భూముల సందర్భంలో ఇతరులను వాటినుంచి తొలగించటానికై తీవ్ర చర్యలు తీసుకొనబడినవి. ఈ విధానం కింద షెడ్యూల్డు జాతులవారికి సుమారు 27వేల ఎకరాల భూమి కేటాయించబడుతుంది.

ఈవాడు ఏర్పడ్డలో చూచినా హరిజనుల పరిస్థితి ఎంతో హీనంగా వుంది. ఇతరకులాలవారికి దగ్గరగా నివసిస్తేగాక కూడా హరిజనుడికి లేదు. వారు కనిపించగానే వంగిదండం పెట్టకపోతే, వారు విధించలోయే దండనకు స్థిరపడి ఉండవలసిందే.

ఇటీవల ఒక గ్రామంలో చూచిన సంఘటనగురించిచెబుతాను ఆగ్రామంలో హరిజనుడైన ఒక డాక్టరు ఎండ మండుతున్నప్పటికీ. చంకలోనున్న గొడుగును విప్పకుండానే ఇతర కులాల వారికి రెండు గజాల దూరంలో నిలబడి వైద్యం చేస్తున్నాడు. చంకలో గొడుగుండగా ఎండ లో మాడడ మెందుకు? అని ప్రశ్నిస్తే గొడుగు వేసుకొని నిలబడరాదు. వారితోపాటు నీడలో నిలబడరాదు. అని సమాధానం చెప్పాడు.

పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు హరిజనుడే అతడు ప్రత్యేకంగా పాటించవలసిన నియమాలు అనేకం ఉంటాయి. అవి ఇతర ఉపాధ్యాయులకు వర్తించవు. హరిజన ఉపాధ్యాయుడు పిల్లలను అంటరాదు. తప్పు చేసే మందలించరాదు. దండించడం అసలేచేయరాదు. ఇతర ప్రాంతాలనుండి ఉద్యోగానికొసం వచ్చినవాడయితే అతడు కాపురం ఉండడానికి పళులు కొనటంలోకూడా చోటివ్వరు హరిజనవాడలో ఉంచే మరింత హీనంగా చూస్తారు.

వాస్తవ పరిస్థితులు ఇలా ఉండగా హరిజనుల అభివృద్ధికోసం ప్రహ్మాండమైన కృషిజరుగుతున్నదంటూ ప్రచారం చేసుకోవడం ఆత్మవంచన పరవంచన కూడాను.

ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా తమ బాధ్యతలు గురించి హరిజనులలో నిరాశా నిస్పృహలను తొలగించి, తద్వారా సాంఘికాభ్యుదయానికితోడ్పడాలని కోరుతున్నాను.

ఐ. వై. రత్నం

కర్నూలు

* * *

## బీబీపేటలో చక్కెర కొరత

అర్యా

నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి తాలూకాలోని బీబీపేట గ్రామంలో చక్కెర లభించటంలేదు. చక్కెరదొరకనందున ఇక్కడ ఉన్నవాడె పరిస్థితి ఏర్పడుచున్నది. చాలాపరకు టీలేసుకోవడం కూడ మానివేస్తున్నారు హోటళ్ళలో చక్కెర కు బదులు సాకరిన్ వాడుచున్నారు.

మూడు వెలలకొకసారి ఒకొక్కరికి అర్ధకిలో చక్కెర కంట్రోల్ లో ఇస్తారేకాని అది అందరికి లభించడం లేదు. అర్ధకిలో చక్కెర ఎనిమిది రోజులకు మాత్రమే సరిపోతుంది. మిగతారోజులకు కిరోసిన్ వేసి అధికారులు ఇక్కడి పరిస్థితిని గుర్తించి చక్కెర సరఫరాకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఏ నారాయణ
బి దత్తాద్రి
టి రాములు
బి నాగమల్లు

బీబీపేట.

* * *

## నాంపల్లి గ్రామంలో దొంగల బెడద

అర్యా

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలోని నాంపల్లి గ్రామంలో ఇటీవలకాలం రోజులముందు దొంగలు చేలచేరి గ్రామం మీద పడ్డారు ఉపాధ్యాయుల ఇండ్లలో దొంగతనాలు జరిగాయి. సుమారు 600 రూపాయలు విలువచేసే ఆభరణాలు వస్త్

# ఉపాధ్యాయులజీతాల చెల్లింపునకువిద్యానిధి ఏర్పాటు సంకల్పం

## రాష్ట్ర శాసనమండలిలో పంచాయతీరాజ్ మంత్రి తోటరామస్వామి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 15

పాఠ్యాయులకు పాఠశాలలో జీతాలు ఇవ్వడానికి వీలుగా సమితి, జిల్లా పరిషత్తుల స్థాయిలలో విద్యా నిధిని ఈ ఏప్రిల్ నెలనుండి ఏర్పాటు చేయాలని తలపోస్తున్నట్టు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి నేడు రాష్ట్ర శాసన సభలో తెలియ జేశారు.

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నదన్న ఫిర్యాదులపై మండలిలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి పై విధంగా చెప్పారు.

ఉపాధ్యాయులకు వేతనాలుచెలించే బాధ్యతను ప్రభుత్వం స్వీకరిస్తుందని శ్రీ రామస్వామి హామీ ఇచ్చారు.

శ్రీ రామస్వామి బడ్జెట్ ప్రసంగం చదవడానికి నిలబడేముందే జన సంఘ సభ్యుడు శ్రీ వి. రామారావు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసి, దివాళా తీసిన ఈ ప్రభుత్వానికి బాకీలు తీర్చి వేసేవరకూ బడ్జెట్ ను ప్రవేశపెట్టే అధికారం లేదని అన్నారు. ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదు. ప్రభుత్వం తనవద్ద డబ్బు లేదని అంటున్నది అని ఆయన అన్నారు.

చైర్మన్ శ్రీ జి. బ్రహ్మయ్య ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్ కు అనుమతినిరాకరిస్తూ, జీతాలు చెల్లించడానికి బడ్జెట్ ను ఆమోదించడం అవసరమని అన్నారు.

బడ్జెట్ ను సమర్పించిన తరువాత శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులుమాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలోని 20 సమితులలోనూ ఉపాధ్యాయులుఎన్ని సార్లు విజ్ఞప్తిచేసినా గత మూడు మాసాల నుండివారికి జీతాలుఅందలేదనిఫిర్యాదు చేశారు.

రాష్ట్రమంతటా ఆటువంటి పరిస్థితే ఉన్నదని శ్రీ వి. పి. రాఘవాచారి చెప్పారు. ఉపాధ్యాయులకు ఈ సంవత్సరం జీతాకరంగానూ, అంధకార బంధనంగానూ గడుస్తున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ పరిస్థితిపాముఖ్యతను, అత్యవసరపరిస్థితిని గుర్తించి, జీతాలు సకాలంలో చెల్లించాలనిఆయా అధికారులకు ఉత్తర్వులు జారీచేయాలని ఆయన కోరారు.

శ్రీయుతులు ఎస్. రామకృష్ణయ్య, జె. ముత్తారెడ్డి, పి. శ్రీరామమూర్తి, పి. విజయరామరాజు, సి. హెచ్. లక్ష్మయ్య, శ్రీమతి జాజి రమణరావు కూడా జీతాలు సకాలంలో చెల్లించవలసిన అవసరం గురించి నొక్కి చెప్పారు.

ప్రభుత్వానికి ఈ పరిస్థితి తెలుసునని, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడానికి చర్యలుగైకొన్నామని మంత్రి చెప్పారు. ఉపాధ్యాయులు ఆందోళనా విధానాలు అవలంబించవద్దని ఆయన విజ్ఞప్తిచేశారు. ఉపాధ్యాయులకు ఫిబ్రవరి. మార్చి మాసాల వేతనాలుచెల్లించడానికి జిల్లా ట్రెజరీలలో ధనం జమకట్టాలని విద్యాశాఖ డైరెక్టరును ఆదేశించామని ఆయన చెప్పారు.

## ఉత్పత్తి హెచ్చింపునకు కృషిచేయాలని కాశ్మీర్ మంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, 15 ఫిబ్రవరి

కార్మికుని జీవితరంగంలోనూ, పరిశ్రమలలోనూ కార్మికవిద్యా పథకం శాఖాలుకు ప్రభావం ఏమేరకు ఉన్నదీ తెలుసుకోవడానికి ఒక పద్ధతి రూపొందించాలనీ, ఇందునిమిత్తం అవసరమైన నిబ్బందిని నియమించాలనీ, ఈ పథకం అమలు జరుపుతున్న అధికారులే ఈ కార్యత స్వీకరించాలనీ, అవసరమైతే ఈ పథకంలో మార్పులు చేయాలనీ ఇక్కడ మొన్న సాయంత్రం నిజాంకళాశాల ఆవరణలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ జనసంబంధ శాఖమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ మాంచిందాడు. 24వ శిక్షణ తరగతులకు హాజరై శిక్షణ పూర్తిచేసిన కార్మిక ఉపాధ్యాయ శిక్షణార్థులకు రాష్ట్రమంత్రి పట్టిపెట్టు ప్రధానం చేశారు.

తమ స్నాతకోపన్యాసంలో ఈ పథకం కట్టుదిట్టంగా అమలు జరిగిందనీ, దీని మూలంగా కార్మికులకు తమహక్కులు బాధ్యతలు తెలిశాయనీ, గత కొన్నిది సంవత్సరాలుగా ఈ పథకం మూలంగా సత్ఫలితాలు పొందించారని కార్మికులు ఉత్పత్తి శక్తి పెంపొందింపజేయవలసిన అవశ్యకతను గుర్తించేలా చేయాలనీ ఆయన అన్నారు.

హైదరాబాదులోని కార్మిక విద్యా వ్యవహారాల కేంద్రం శాఖాలుకు స్థానిక సంఘం అధ్యక్షులు శ్రీ కె. బి. లాల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు ఆయన తమ ప్రసంగంలో ఈ పథకం శాఖాలుకు లక్ష్యాలను గురించి వివరించారు.

## భువనగిరి సమితి ప్రాంతంలో కుటుంబ నియంత్రణ ప్రచారం

భువనగిరి, ఫిబ్రవరి 15

భువనగిరి పంచాయతీసమితి ప్రాంతంలోనిమారియాల్, మేడిపల్లి, లోమ్మల రామవరం గ్రామంలో ఇటీవల సంతాన నిరోధకశస్త్ర చికిత్సా శిబిరాలు నిర్వహించారు.

మొత్తం మూడు రోజులలో ఈ మూడు శిబిరాలలో 138మంది పురుషులకు సంతాన నిరోధక ఆపరేషన్లు చేసారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తొలిరోజున మారియాల్ గ్రామంలో నిర్వహించిన శిబిరాన్ని సందర్శించి అక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు.

మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంజీవ రెడ్డి తదితర వైద్యులు ఈ ఆపరేషన్లు నిర్వహించారు.

భువనగిరి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ టి. లక్ష్మారెడ్డి, బ్లాక్ డెవలెప్ మెంట్ ఆఫీసర్ శ్రీ వై. పన్నారెడ్డి ఈ శిబిరాలను నిర్వహించారు.

## జనగామ హిందీ ప్రేమీ మండలి ఎన్నికలు

జనగామ, ఫిబ్రవరి 15

జనగామలో స్థానిక హిందీ ప్రేమీ మండలి ఎన్నికలు ఈనెల 11వ తేదీన ఇక్కడ డాక్టర్ యస్. యస్. రామారావు అధ్యక్షతన జరిగినవి, దీనువ పేర్కొన్న వారు కార్యవర్గసభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీ గోళ రామస్వామి అధ్యక్షులు గౌరిపెద్ద రామకృష్ణరావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. శ్రీయుతులు చందాయాదగిరి యస్. యస్. రామారావు వెన్నం వెంకట నరసింహారెడ్డి ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీయుతులు వయ్యడి అన్నపూర్ణల్లా, వి. శ్రీనివాసాచార్య పసాయ కార్యదర్శులుగా శ్రీ బారగోని పాపయ్య కోశాధికారిగా మరో 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

## ఎ. ఐ. సి. సి. భాషా సమస్యను చర్చించ గలదని ప్రకటన

మద్రాస్, ఫిబ్రవరి 15

ఫిబ్రవరి 25,26 తేదీలలో ఢిల్లీలో జరగనున్న ఎ.ఐ.సి.సి. సమావేశం భాషా సమస్యను గురించి చర్చించ గలదని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ ప్రకటించారు.

# కేంద్రంలో వామపక్షాల మిశ్రమ ప్రభుత్వం నెలకొల్పడానికి కృషి

## కాంగ్రెస్‌ను గద్దెదించాలని కమ్యూనిస్టు పార్టీ మహాసభ తీర్మానం

పాట్నా, ఫిబ్రవరి 15 (పి. టి. ఐ)

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలద్రోసి వామపక్షాల మిశ్రమప్రభుత్వాన్ని నెలకొల్పడానికి సమీకరణ ద్వారా కృషిచేయాలని భారతకమ్యూనిస్టు పార్టీ ఎనిమిదవ మహాసభ నిన్న ఆమోదించిన రాజకీయ తీర్మానంలో ప్రకటించారు.

బెంగాల్, పంజాబ్, బీహార్ రాష్ట్రాలలో మధ్యాంతర ఎన్నికలు జరపాలని ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేసారు.

రాష్ట్రాలకు ఇతోధికంగా స్వపరిపాలనాధికారాలను కల్పించి, రాష్ట్రాలు కేంద్రానికి మధ్యగల సంబంధాలలో కేంద్రానికిగల పెత్తందారీఅధికారాలను తొలగించడం ద్వారా మన ఫెడరల్ రాజ్యాంగంలో ప్రజాస్వామికమైన మార్పులు తీసుకొని రావాలెనని ఈ తీర్మానంలో కోరారు.

అధికారభాష విషయంలో దేశప్రజలలో అన్నివర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించాలని రాష్ట్రాలలో ఇంగ్లీషుస్థానంలో ప్రాంతీయభాషలను ప్రవేశపెట్టాలనీ హిందీయేతర ప్రాంతాలవారు కోరినంతకాలం హిందీ ఇంగ్లీషు రెండు భాషలు అనుసంధాన భాషలుగా కొనసాగాలనీ, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ఎంపిక విషయంలో ఏ ఒక భాషా వర్గంపై అధిక భారం పడకుండాచూడాలనీ, హిందీని ఇతర ప్రాంతాలవారిపై బలవంతంగా రుద్దరాదని ఈ రాజకీయ తీర్మానంలో సూచించారు.

దేశం మొత్తం అవసరాలను ఉత్పత్తి దృష్టిలో పెట్టుకొని దేశకంటికి ప్రయోజనకరమైన రీతిలో జాతీయ ఆహార విధానాన్ని రూపొందించాలనీ, అమెరికానుండి పి.యల్. 480ఒప్పందం క్రింద ఆహారధాన్యాల దిగుమతులను నిలిపివేయాలని ఆహారధాన్యాల వాణిజ్యాన్ని ప్రభుత్వమే చేపట్టాలని ఈ తీర్మానంలో కోరారు.

పాకిస్తాన్‌తో సఖ్యత నెరపుకొనడానికి యత్నించాలనీ, చైనాతో గల వివాదాన్ని శాంతియుత పద్ధతులలో పరిష్కరించు కొనడానికి చైనాతో నిర్దుష్ట సంప్రదిస్తుదుర్చుకొనడానికి కృషి చేయాలని ఈతీర్మానంలో సూచించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఏ. డాంగే నిన్న ఇక్కడ ప్రతినిధి విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ దేశంలో ప్రస్తుతం ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించడానికి, ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని నెలకొల్పడ మొక్కటే మార్గమని అన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలద్రోసి ప్రజాస్వామిక వామపక్షాల ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి కృషి చేయడమే తక్షణ కర్తవ్యంగా తమ పార్టీ భావిస్తున్నదని ఆయన చెప్పారు.

కాంగ్రెస్‌ను కూడా వామపక్ష పార్టీగా గుర్తిస్తున్నారా అని ఒక విలేకరి ప్రశ్నించగా "లేదు" అని శ్రీ డాంగే సమాధానమిచ్చారు.

విదేశాంగ విధానం విషయంలో కాంగ్రెస్ పార్టీతో కమ్యూనిస్టు పార్టీ వాదాలు ఏకీభవించడంలేదా? అని ఒక విలేకరి ప్రశ్నించగా "దేశంలో పెక్కు ప్రతిపక్షాలు అవలంబించాల్సిన విధానాన్ని ఆమోదించినవి. చివరకు పి. యస్. పి. డి. యు. కె కూడా ఈ విధానంతో ఏకీభవిస్తున్నవి" అని ఆయన సమాధానమిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ గుత్తాధిపత్యం బద్దలైనది, ఈ పరిణామం రానయితే వచ్చినది కాని దీనితోపాటు ఒకరకమైన "రాజ్యాంగబద్ధమైన నియంతృత్వం" తలెత్తుతున్నదని శ్రీ డాంగే అన్నారు.

రాష్ట్రాలకు సంబంధించిన స్వల్పమైన విషయాలలో కూడా కేంద్రం జోక్యంచేసుకొనే పెత్తనాన్ని అంత మొందించాలనీ, గవర్నర్ పదవినిరద్దు చేయాలనీ శ్రీ డాంగే కోరారు.

## వాణిజ్య సభ నుండి నాలుగు దేశాల ప్రతినిధుల వాకౌట్

సైగాన్ ప్రభుత్వ ప్రతినిధి ప్రసంగం బహిష్కరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (యు.యన్.ఐ)

దక్షిణవియత్నామ్ ప్రజల తరఫున సైగాన్ ప్రభుత్వప్రతినిధి ప్రసంగించడం పట్ల నిరసనగా అంతర్జాతీయ వాణిజ్య మహాసభనుండి టాన్జానియా అల్జీరియా క్యూబాప్రతినిధులు నేడు వాకౌట్ చేశారు.

దక్షిణవియత్నామ్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించవలసినదని జాతీయవిమోచన సంఘటనచేతప్ప సైగాన్ ప్రభుత్వం కాదని, కాబట్టి ఆ ప్రతినిధి ప్రసంగం పట్ల నిరసనగా వాకౌట్ చేస్తున్నామని సోవియట్ ప్రతినిధి వర్గం తెలిపారు.

## సంయుక్త సోషలిస్టు పార్టీ నూతన పార్లమెంటరీ బోర్డు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (పి. టి. ఐ)

సంయుక్త సోషలిస్టు పార్టీ నూతన పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడుగా శ్రీ గోపాలగౌడ (మైసూరు) కార్యదర్శిగా శ్రీ బ్రదీనాథ్ తివారీ నియమితులైనారు.

ఈ బోర్డులో ఇతర సభ్యులుగా బీహారుకు చెందిన శ్రీయుతులు కర్పూరీ ఠాకుర్, భూపేంద్రనారాయణ్ మండల్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీయుతులు ఉగ్రసేన్, శాలిగ్రామ్ జైస్వాల్, శ్రీ జార్జి ఫెర్నాండెజ్ (మహారాష్ట్ర). ప్రొఫెసర్ రమామిత్ర (ఢిల్లీ), విశ్వంభరన్ (కేరళ) నియమితులైనారు.

## హైనాన్‌లో అమెరికా విమానం కూల్చివేత

వాషింగ్టన్, ఫిబ్రవరి 15 (రాయిటర్)

అమెరికా నౌకాదళానికి చెందిన ఒక విమానాన్ని హైనాన్ ద్వీపంలో చైనా కూల్చివేసినట్టు అధికారవర్గాల వారు చెప్పారు.

ఫిలిప్పైన్స్‌నుండి కోరల్ సముద్రంలోని విమానవాహక నౌకకు వెళ్తున్న ఆవిమానం కొన్నిచిక్కులవల్ల హైనాన్ ద్వీపంలోకి వెళ్ళినదని అధికార వర్గాలవారు చెప్పారు.

వియత్నామ్‌కూ దక్షిణచైనా సముద్రానికి మధ్యలో ఆ ద్వీపం ఉన్నది.

చైనా విమానం దానిని కూల్చివేసింది. మరో విమానం చాంగ్ చెరుకున్నది. అయితే ఆ విమానం కూడా ఏమైనా దెబ్బతిన్నదా అనే విషయం తెలియలేదు.

దక్షిణ వియత్నామ్‌లో ఓటమికి గురి అవుతున్న కారణంగా అమెరికా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆసంఘటనపై చైనా వ్యాఖ్యానించింది.

## జోర్డాన్‌కు అమెరికా ఆయుధ సరఫరా పునరుద్ధరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 15 (ఎ.ఫ.పి)

జోర్డాన్‌కు తిరిగి ఆయుధాలు సరఫరా చేయాలని అమెరికా నిర్ణయించినట్టు విదేశాంగశాఖ ప్రకటించింది.

## రాగితీగెల చోరీ

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఈ నెల 9, 13వ తేదీలలో బోకవరమ్, కాకిపాడ, సామర్లకోటల మధ్యలో రైలుమార్గానికేసిన తెగకొట్టి ఎవరో రాగితీగెలు అపహరించిన కారణంగా దూరపు ఊళ్లమధ్య కమ్యూనికేషన్ సౌకర్యాలకూ, రైల్వే కంట్రోళ్లకూ తీవ్ర అంతరాయం కలిగిందని హైదరాబాద్‌లోని ఆంధ్రమండలంపోస్టుమాస్టర్ జనరల్ వేడొక ప్రకటనలో తెలియచేశారు.

## వ్యవసాయ-పరిశ్రమల కార్పొరేషన్ వచ్చే నెలాఖరులోగా ఏర్పాటు

### శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 15

రెండుకోట్ల రూపాయల వాటాధనంతో రాష్ట్రంలో వ్యవసాయ-పరిశ్రమల కార్పొరేషన్ వచ్చే నెలాఖరులోగా ఏర్పాటు చేస్తారు.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో బడ్జెట్ ప్రసంగంలో పై విషయం వెల్లడించారు. 51శాతం వాటాలకు రాష్ట్రప్రభుత్వం పెట్టుబడి పెడుతుంది. మిగతావాటాలకు కేంద్రం పెట్టుబడి సమకూర్చుతుంది.

తొలుత 61లక్షల రూపాయల వాటాధనంతో కార్పొరేషన్ ప్రారంభిస్తారు. ఈ మొత్తంలో సగం రాష్ట్ర ప్రభుత్వం, మిగతాసగం కేంద్రం సమకూర్చుతుంది.

ఈ కార్పొరేషన్ తొలుత వ్యవసాయ యంత్రాలు పరికరాల క్రయవిక్రయాలు సాగిస్తుంది. ట్రాక్టర్లు మరబాగళ్ళు వేలత్వకం యంత్రాలు రైతులకు అద్దెకు ఇస్తుంది.

ఆ తరువాత క్రమంగా, జీడిమామిడి పప్పు, పొగాకు వేరుసెనగ, పప్పులు, కాయగూరల ప్రాసెసింగ్ యంత్రాలు నెలకొల్పడానికి పూనుకుంటుంది.

## జపాన్ ఆహ్వానానికి ఇందిర అంగీకారం

టోక్యో, ఫిబ్రవరి 15 (ఎ. ఎఫ్. పి.)

జపాన్ సందర్శనకు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అంగీకరించారని టోక్యో ప్రభుత్వం ప్రకటించింది.

జూలై తర్వాత ఆమె జపాన్‌లో పర్యటించగలరని అధికార వర్గాలవారు చెప్పారు.

## మరాఠీ రచయిత గోపాలకృష్ణ భోబ్ మరణం

పూణే, ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

ప్రసిద్ధ మరాఠీ రచయిత, సంగీత విమర్శకుడు శ్రీ గోపాలకృష్ణ భోబ్ మొన్న హృద్రోగంతో మరణించారు. ఆయన వయస్సు 48 సంవత్సరాలు.

ఇక్కడికి 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న మర్గోల్ గ్రామంలో ఆయన స్వగృహంలో మరణించారు.

## బోటు ప్రమాదంలో 25 మంది మరణం

జకార్తా, ఫిబ్రవరి 15 (రాయిటర్)

మధ్యజావా దీవులలోని బాంగ్ కాజల సంధిలో ఒక బోటు మునిగిపోయినదనీ, 25 మంది మరణించి ఉంటారనీ ఇక్కడకు వార్త చేరింది.

ఐదుగురు ప్రయాణీకులు మాత్రం ఒడ్డుకు చేరగలిగారు.

# వయోజన స్త్రీలకు నిర్మల్ కేంద్రంలో శిక్షణ

ఆదిలాబాద్, ఫిబ్రవరి 15

వయోజనులైన స్త్రీలకు ఇ.యస్. యల్. సి. పరీక్షల కోర్సులో శిక్షణ ఇవ్వడానికై నిర్మల్ లో కేంద్రాన్ని నెలకొల్పారు.

ఆదిలాబాద్ జిల్లా మహిళాసంక్షేమాధికారి శ్రీమతి లలిత, ఇటీవల జిల్లాపరిషత్ స్థాయీసంఘ సమావేశంలో సమర్పించిన నివేదికలో ఈవిషయాన్ని వెల్లడించారు. సమావేశానికి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా స్థాయిలో వివిధ ప్రగతి పథకాల అమలుపై సమావేశ సభ్యులు చర్చించారు. జిల్లా పరిషత్ విద్యాశాఖ డిప్యూటీ సెక్రటరీ రవూఫ్ తన శాఖద్వారా జరిగిన కృషిని, సాధించిన ప్రగతిని వేర్కొంటూ నివేదికను చదివారు.

శాసన సభ్యులు శ్రీయుతులు ఎస్. ఎ. దేవ్ షా, గడ్డన్న శాసన మండలి సభ్యుడుమహ్మద్ అరిఫ్ ఖాన్, ఉట్నూరు చిన్నూరు ఆదిలాబాద్ సమితుల అధ్యక్షులు శ్రీయుతులు ఆత్రం లింగు, కె. గోపాలరావు యస్. దేవరావు, మహిళా సంక్షేమం స్థాయీ సంఘం సభ్యులు శ్రీమతి రాజేశ్వరిదేవి, శ్రీమతి ఆన మాయాదేవి, శ్రీమతి ఏ. పరమ్మ, శ్రీమతి పాపాబీ సమావేశానికి హాజరైనారు.

## ఎక్సైజ్ మంత్రి పర్యటన

ఎక్సైజ్. మద్యనిషేధశాఖలమంత్రి శ్రీ వి. సత్యనారాయణరావు ఫిబ్రవరి 16వ తేదీన ఢిల్లీ వెళ్లారు. 17వ తేదీన అచ్చట కేంద్ర పెట్రోలియం, రసాయనిక శాఖమంత్రితో చర్చలు జరుపుతారు. మర్నాడు మద్రాసులో భారత అంతర్రాష్ట్రీయ వర్తక, పారిశ్రామిక ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ దినోత్సవంలో పాల్గొంటారు. 19వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

ఫిబ్రవరి 20వతేదీన ఆయనకర్నూలు వెళ్తారు. అచ్చటి నుంచి కోస్గి వెళ్ళి మర్నాడు నగరానికి చేరుకుంటారు.

ఒక పర్యాయం చూచిన మీట సంతృప్తి కలుగును
"బాలాజీ"
పసుపులు కోళ్ళకు ఆహారం
మా దిగువ కవర్ సైన్ మెంట్ డిపోలలో అమ్మబడుతుంది:
నిజాంబాద్: జైమండ్ ట్రేడింగ్ కంపెని, హిన్వంగంజ్
హైదరాబాద్: శ్రీ శ్రీనివాస జనరల్ స్టోర్స్, కవాడిగుడ
ఇద్రీస్ ఇబ్రహీం, బేగంబజార్
ఎమ్. భాజాఖాన్ అండ్ కంపెని, మీర్ ఆలంమండి
తయారుచేయువారు:
ది ఈస్ట్‌కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్
(పి.ఒ) కృష్ణా సిమెంట్ వర్క్స్, గుంటూరుజిల్లా
ప్రతినిధులు లేనిప్రాంతాల్లో ట్రేడ్ ఎంక్వయిరీలు కోరబడుచున్నవి

వివాహములకు
ప్రత్యేకంగా
బనారస్, ధర్మవరం, కాంచీపురం, బెంగుళూరు,
వెంకటగిరి, గద్వాల్ చేనేత
చీరెలు
ఇప్పుడే వచ్చినవి
బాంబే బాజార్
ఆబిడ్ సర్కిల్, స్టేషన్‌రోడ్, హైద్రాబాద్

విస్తృతం చేస్తున్నాము!
మైకో నగరానికి వస్తుంది!
హైదరాబాద్ నగరంపైన ఎల్లప్పుడు మా దృష్టి వున్నది. కనుక మేము నగరానికి వచ్చి పరిస్థితి తిలకించి హైదరాబాద్‌లో ఒక బ్రాంచీ తెరచి దీని ద్వారా అత్యంత నైపుణ్యవంతంగా ఆంధ్రప్రదేశ్ పురోభివృద్ధికి సేవచేయుటకు సిద్ధంగా వున్నాము.
ప్రఖ్యాతి గాంచిన "మైకో" ఇన్‌సెక్టిసైడిస్, రాడెంటిసైడిస్, పెస్టిసైడిస్, విడిసైడిస్‌ల తయారు చేస్తూ వ్యవసాయానికి అనేక సంవత్సరాలుగా "మైకో" అద్భుతమైన సేవ చేస్తున్నది. పంటలకు శత్రువులైన క్రిముల సంహరించి అనేక ఎకరాల ఫలసాయాన్ని అందించుటలో కర్షకునికి తోడ్పడుచున్నది.
హైదరాబాద్‌లో మా నూతన కార్యాలయ ప్రారంభంతో నగరానికి, చుట్టుపట్ట ప్రాంతాలకు, తెలంగాణ, ఇతర ప్రాంతాలకు సేవచేయుటకు సదవకాశం లభించింది. అత్యంత సమీపం, అత్యుత్తమమైన సర్వీసు మరియు ఆహార-క్రిముల నిర్మూలనకు తగియున్నది.
మైసూరు ఇన్‌సెక్టిసైడిస్ కంపెని (ఆంధ్ర)
స్టాల్ నెం: 22 లాల్ బహదూర్ స్టేడియం.
పి. బి. నెం. 248, హైదరాబాద్
మా విజయవాడ కార్యాలయం
పి. బి. నెం. 546
18/257, పాపయ్యవీధి, గాంధినగర్, విజయవాడ-3

## ఆకాశవాణి

శనివారం 17-2-1968

### హైదరాబాద్-ఎ

405.4 మి 740 కిలోసై
89.42 మి 3355 కిలోసై
ఉ: 6-30 నుండి 7-45 వరకు
42.02 మి 7140 కిలోసై
ఉ: 8-00 నుండి 8-30 వరకు
(30.86 మి 9720 కిలోసై)
మ: 11-45 నుండి 12-05 వరకు
మ: 12-00 నుండి 3-00 వరకు
62.50 మి (4800 కిలోసై)
సా: 5-55 నుండి రా: 10-40 వరకు

ఉ: 6-30వందేమాతరం మంగళధ్వని వార్యక్రమ వివరణ 6-40ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 7-35 గానమధ 7-45 మాక్తిముక్తావళి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

12-00 ప్రాథమిక పాఠశాలలకు12-25 విరామ సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 కారదా రామచంద్రన్; గాత్రం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, చిత్రసీమ 2-30 బాలానందం 3-00 ప్రసార సమాప్తి.

5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ కడపలు, మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 6-30 వ్యావసాయ విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగుబాట 7-30 అరచేతిలో వైకుంఠం ప్రసంగం 7-40 విరామ సంగీతం 7-45 అపోహ: నాటిక 8-00 వాద్య గోష్ఠి: నిలయవిద్వాంసులు 8-40 చిత్రసీమ 9-00ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 అఖిల భారత సంగీతకార్యక్రమం11-00ఆంగ్లములో వార్తలు 11-05 హిందీలో వార్తలు 11-10 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

### కడప

388.8 మి (900 కిలోసై)
సా: 5-55 నుండి రా: 10-40 వరకు
శనివారములు మాత్రము
సా: 5-55 నుండి రా: 11-10 వరకు

### విశాఖపట్నం

822.6 మి (980 కిలోసై)
సా: 5-55 నుండి రా: 10-40వరకు

### హైదరాబాద్-బి

288 మి (1060. కిలోసై)
మ: 2-00 చిత్రపట్ పై 2-10 ఉర్దూలో వార్తలు 2-20 రహబాబా ప్రసంగం 2-45మరాటీ కార్యక్రమము పిల్లల కార్యక్రమము 3-10 ప్రసార సమాప్తి.
సా: 8-00 ఎమ్. జె. రావు: వీణ 9-00 మజల్, గీత్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మి (840 కిలోసై)
ఉ:6-00వందేమాతరం, సుప్రభోదయం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాక్తిముక్తావళి 6-50 లహరు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ: దేశభక్తి గీతం 7-30 బాల వెల్లి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.
మ: 12-00 ప్రాథమిక పాఠశాలలకు(హైదరాబాద్ నుండి రిలే 12-25 విరామ సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 వాద్యబృందం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సంప్రదాయ సంగీతం 6-30 వి. సూర్యకాంతం వీణ: 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు 7-45 అపోహ నాటిక (హైదరాబాద్ నుండి) 8-00 కల్పలత (కోతలుకోతలు పాటలు 8-45 సంగీత రవళ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లి నుండి రిలే 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి

## సర్ధానా గ్రామమహిళా మండలి భవన ప్రారంభోత్సవం

సంగారెడ్డి, ఫిబ్రవరి 15

మెదకు, రామాయంపేట పంచాయతి సమితిలలో సత్వర వ్యవసాయాభివృద్ధికి రూ 50 లక్షల ఖర్చుతో కూడిన బృహత్తర పథకాలను అమలు పరచనున్నట్లు కలెక్టరు, మరియు (జిల్లా అభివృద్ధిమండలి అధ్యక్షులు) శ్రీ వి. పి. రామారావు సర్ధానా గ్రామంలో ఈ నెల 13నజరిగినబహిరంగసభలో వెల్లడించారు.

ప్రజల విరాళం 50 శాతం, సమితి విరాళం 50 శాతం మొత్తం రూ. 10,000లతో నిర్మించిన మహిళా మండలి భవన్ ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ రామారావు పురుషులతోపాటు మహిళలుకూడ అన్నిరంగాల్లో సమైక్యంగా కృషి చేస్తే గ్రామసీమలు, స్వర్గసీమలు కాగలవనియు, ఈ నాడు అధికోత్పత్తికి కృషి చేసినవారు, జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కృషి చేసేవారు దేశభక్తులు, దేశానికి చెందగలరని అన్నారు.

శ్రీమతులు రాములమ్మ జగపతిరావు, వద్దాబాయి ప్రభృతులు అతిథులకు స్వాగతం చెప్పారు. జిల్లా శ్రీజనాభ్యుదయ శాఖాధికారిణి కుమారి లక్ష్మీకాంతం మహిళామండలుల ప్రగతిని గూర్చి సమీక్షించారు. బహిరంగ సభకు అధ్యక్షత వహించిన జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ పి. జగపతిరావు మాట్లాడుతూ. వెనుకబడిన మెదకుజిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రతిపౌరుడు అత్యంత శ్రద్ధాసక్తులతోకృషి చేయాలన్నారు. సమితి అధ్యక్షులు శ్రీ విఠలరెడ్డి మాట్లాడుతూ గామాల సత్వరాభివృద్ధికి తలపెట్టే పథకాల అమలుకు ప్రతివ్యక్తి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ శ్రీ శివరావు వందన సమర్పణ గావించారు.

# ఇంజనీర్ల నిరుద్యోగ సమస్యపై లోక్ సభ సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (యుఎన్ఐ)

ఇంజనీరింగ్ పట్టాలు, డిప్లొమాలు పొందిన వారిలో నిరుద్యోగం కొరుగుతూండడంపట్ల నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. ఈ పరిస్థితిని సర్దుబాటుచేయడానికై తక్షణమే ప్రయోజనాత్మక చర్చలు గైకొనాలని వారు కోరారు.

ఈ విషయంపై తాను ప్రణాళికా సంఘంతో చర్చలు ప్రారంభించానని శ్రీ యశులు పి. రామమూర్తి. హెమ్ బారువా, శ్రీమతి మణిలా గోపాలన్ ప్రభృతులు పలువురు ప్రతిపాదించిన పొదుపాన తీర్మానానికి సమాధానమిస్తూ విద్యాశాఖ మంత్రి శ్రీ త్రిగుణ సేన్ చెప్పారు.

పనిలేకుండా ఉన్న వనరశక్తిని ఉపయోగించుకోవడానికి అవసరమైన పద్ధతులను వెంటనే రూపొందించడానికి ఈ విషయంలో సంబంధింగల అధికారులందరినీ సమావేశ పరచాలనికూడా ప్రణాళికా సంఘాన్ని కోరాలని ఆయన చెప్పారు.

బాల్య, ఐదవ ప్రణాళికలకాలంలో ఎంత వనరశక్తి అవసరమవుతుందో స్పష్టంగా తెలిసే వరకూ సాంకేతిక విద్యా సౌకర్యాలు ఏ మాత్రం పెంచరాదని ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన చెప్పారు.

డాక్టర్ సేన్ ప్రకటన చేసిన తరువాత మాట్లాడిన వారిలో కొందరునిరుద్యోగులైన ఇంజనీరింగ్ పట్టభద్రులకు పదేపదే పని కల్పించాలని కోరారు. తమకు గల పలుకుబడి బలంతో ప్రభుత్వోద్యోగాలలో కొనసాగుతున్న వయస్సు చెల్లిన ఇంజనీర్లందరినీ వెంటనే పదవీ విరమణ చేయించి, నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని మరికొందరు కోరారు.

ప్రభుత్వమే స్వయంగా అంగీకరించినట్టుగా మన ఇంజనీర్లు రహస్యనిధి, ఎరువుల కర్మాగారాలకు పూర్తిగా రూపకల్పన చేసి నిర్మించగలిగి ఉండగా ప్రభుత్వం కర్మాగారాల నిర్మాణాల పథకాలు రూపొందించడానికి ఇంకా విదేశీయుల పొత్తు కోరడమే ప్రయత్నిస్తున్నదని శ్రీ రామమూర్తి వేర్కొన్నారు.

## రైల్వే అధికారిపై కటిహార్ వద్ద ఘెరావ్

కటిహార్, ఫిబ్రవరి 15 (పిటిఐ)

రిజిస్టేషన్ మేటుకు గురియై పనుమూరు 200 మంది రైల్వే ఉద్యోగులు మొన్న ఈశాన్యరైల్వే జనరల్ మేనేజర్ మేనేజర్‌ను కొన్నిగంటలసేపు ఘెరావ్ చేసారు.

జనరల్ మేనేజర్ ప్రత్యేకరైలులో వెళ్తుండగా రైలు మార్గానికి అడ్డుగా కొంతమంది ఇంజనీరు రెండువైపుల మరికొంతమంది రైతాయించి ఘెరావ్ జరిపారు.

క్రమక్రమంగా తిరిగి ఉద్యోగాలు ఇవ్వడానికి యత్నిస్తామని జనరల్ మేనేజర్ హామీ ఇచ్చారు.

నిర్మాణం, సిగ్నలింగ్ తదితర సాంకేతిక విభాగాలలో పనిచేసే తమకు రెండు వేలమంది కితం రిట్రెంచ్ చేసారని, తమ స్థానాలలో కొత్తవారిని కూడా చేర్చుకున్నారని ఆ ప్రదర్శకులు చెప్పారు.

## గంగిరెడ్డిపల్లిలో స్కూలు భవనం ప్రారంభోత్సవం

కరీంనగర్ ఫిబ్రవరి 15

గంగిపల్లి గ్రామంలోని పాఠశాల భవనానికి తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షుడు శ్రీ కె. చొక్కారావు ఇటీవల ప్రారంభోత్సవం చేసారు.

## 'మార్క్సిస్టుల వలంటీర్ దళం కాంగ్రెస్ సేవాదళ్ వంటిదే

ఎ. కె. గోపాలన్ స్పష్టీకరణ

త్రివేంద్రం, ఫిబ్రవరి 15 (యుఎన్ఐ)

మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ నిర్మిస్తున్న వలంటీర్ దళం కాంగ్రెస్ సేవాదళ్ కు కానీ జనసంఘ్ వలంటీర్ దళానికి కాని భిన్నమైనదికాదని శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న ఇక్కడ స్పష్టంచేసారు.

ఆవిషయం ఎన్నిసార్లు చెప్పినా దానికి "గోపాలసేన" అని పేరుపెట్టి కాంగ్రెస్ దుష్ప్రచారం సాగిస్తున్నదని మార్క్సిస్టు పార్టీ నాయకుడువిమర్శించారు. పరాయి కుక్కను చంపతలచినప్పుడు దానిని పిచ్చికుక్కఅని ప్రచారంచేసి మరీ చంపే పాతపద్ధతినే కాంగ్రెస్ ఈవాడు అనుసరిస్తున్నదని ఆయన అన్నారు.

## ప్రాచీన వ్రాతప్రతుల కొనుగోలు

హైదరాబాద్ ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనియమించిన ప్రాంతీయ చారిత్రక రికార్డుల పర్యేక్షణ కమిటీ ఏర్పాటుచేసిన ఉపసంఘం ప్రయివేటు వ్యక్తులవద్దగల ఫర్మానాలు, సనదులు, డైరీలు, బఖార్లు, కైఫియతులు మొదలైన చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ ప్రాముఖ్యంగల వ్రాత ప్రతులను కొనగోలుచేస్తుంది. ఈ సందర్భంగా ఈ ఉపసంఘంవారు 1968 ఫిబ్రవరి 16వ తేదీన మహాబూబ్ నగర్ లో సమావేశమవుతారు. వారి మరుసటి సమావేశం హైదరాబాద్-7 కాలూకాలోని స్టేట్ ఆర్కివ్స్ కార్యాలయంలో 1968 ఫిబ్రవరి 17వ తేదీన ఉదయం 11-30గంటలకు జరుగుతుంది. ఇటువంటి వ్రాతప్రతులు తమవద్ద ఉండే వాటిని అమ్మదలుచుకున్న వ్యక్తులు, తమ స్వంత ఖర్చుతో ఉపసంఘంవారి పరిశీలనార్థం వాటిని తీసుకొనిరావచ్చు, వారు ఫిబ్రవరి 16వ తేదీన మహాబూబ్ నగర్ లోని ట్రావెలర్స్ బంగళాలోను, ఫిబ్రవరి 17వ తేదీన హైదరాబాద్ లోని స్టేట్ ఆర్కివ్స్ కార్యాలయంలోనూ ఉపసంఘం సమావేశం జరగడానికి కనీసం 45నిమిషాలు ముందుగా హాజరుకావలసిందిగా విజ్ఞప్తి.

తాము విక్రయించదలచుకున్న లిఖిత ప్రతుల వివరాలను, వాటి అమ్మకం ధరలతో సహా తెలుపుతూ స్టేట్ ఆర్కివ్స్ డైరెక్టరుకు కూడా వ్రాయవచ్చు.

# అల్లనూర్ ఇరిగేషన్ పథకం అమలుకై సిఫార్సు

## కరీంనగర్ సమితి సమావేశంలో కలెక్టర్ హామీ

కరీంనగర్, ఫిబ్రవరి 15

ఇటీవల గంగిపల్లి గ్రామంలో జరిగిన కరీంనగర్ పంచాయతీసమితి సర్వసభ్య సమావేశానికి పంచాయతిసమితి అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాలరావు అధ్యక్షత వహించారు.

కరీంనగర్ కలెక్టర్ శ్రీ యల్. మాలకొండయ్య, జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ డి. హనుమంతరావు వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు సమావేశానికి హాజరై చర్చలలో పాల్గొన్నారు.

తెలంగాణా ప్రాంతీయసంఘ అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు వ్యవసాయోత్పత్తిని రేశాతంనుండి 10శాతానికి పెంచడానికి నిర్దేశించిన పథకాల అమలుకు అధికారులు, అనధికారులమధ్య సమన్వయం, పరస్పర సహకారం ఉండాలని అన్నారు. జిల్లా అభివృద్ధి బోర్డుల లక్ష్యాలు, ఆశయాలను ఆయన విస్తరించి వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమం ప్రగతి పథకాలు సమర్థవంతంగా అమలు జరిగేటట్టు చూడడమే వీటి ధ్యేయమని అన్నారు. ఉత్పత్తి కార్యక్రమం అమలు జరపడానికి కృషిచేయు కలెక్టర్‌కు, తదితర జిల్లా అధికారులకు తోడ్పడవలసిందని అనధికారులకు శ్రీ చొక్కారావు విజ్ఞప్తి చేసారు.

అంతకుముందు కరీంనగర్ సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాలరావు కరీంనగర్ కలెక్టర్ శ్రీ మాలకొండయ్యకు, ప్రాంతీయ సంఘ అధ్యక్షుడు శ్రీ చొక్కారావుకు తదితర జిల్లాఅధికారులకు స్వాగతం చెప్పారు.

సమావేశంలో కలెక్టర్ శ్రీ మాలకొండయ్య మాట్లాడుతూ ఎం.టి.రాజు నిఫార్సుల ఉద్దేశాన్ని వివరించారు.వ్యవసాయోత్పత్తిని 5శాతంనుండి 10శాతం మేరకు పెంచడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించడమవుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంలో స్థానికంగా అందుబాటులోఉన్న వనరులు ప్రభుత్వంనుండి లభించే ఆర్థిక సహాయాన్ని కూడ దృష్టిలోకి తీసుకొనడం జరుగుతుందన్నారు.

అల్లినూర్ గ్రామంలో ఏర్పాటు అయ్యే లిఫ్ట్ ఆరిగేషన్ స్కీమ్ గురించే ఈ స్కీమ్‌ను అమలుకు తీసుకొనవలసిందని ప్రభుత్వానికి నిఫార్సు చేస్తున్నామన్నారు. ఈ పథకాన్ని అమలు పరచడంవల్ల ఎక్కువభూమి సాగుకావడానికి వీలేర్పడుతుందన్నారాయన.

పంచాయతి సమితి సమావేశం అనంతరం జరిగిన జిల్లా అభివృద్ధిబోర్డు సమావేశానికి జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ డి. హనుమంతరావు అధ్యక్షత వహించారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ పార్థసారథి ఉత్పత్తి కార్యక్రమంనివేదికమ చదివారు. సమావేశంలో జరిగిన చర్చలలో జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ జలపత్ రావు మాడా పాల్గొన్నారు.

జిల్లాపరిషత్ కార్యదర్శి వందనసమర్పణ చేసారు.

## ఉపాధ్యాయ మృతికి రాష్ట్రశాసన మండలి సంతాపం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15

జనసంఘం అధ్యక్షుడు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ మృతికి రాష్ట్రశాసనమండలి నేడు సంతాపం ప్రకటించింది.

మండలి సభ్యులు ఒక తీర్మానం ఆమోదించి, రెండు నిమిషాలు మౌనం వహించారు.

శ్రీ దీనదయాళ్‌కు సభా నాయకుడు, పంచాయతిరాజ్ శాఖ మంత్రి శ్రీ తోటరామస్వామి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. పి. రాఘవాచారి, శ్రీయుతులు వి. రామారావు, డి. గోవిందరాజులు, జి. వి. కొండయ్య చౌదరి, ఎన్. డి. ప్రసాదరావు, ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు, ఎన్. సోమయాజులు తోహీరు లర్పించారు.

ఈ సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తుండగా ముగ్గురు మంత్రులు శ్రీయుతులు వి. బి. రాజు, పి. వి. నరసింహారావు చేరు రామారాయుడు సభనుండి వెళ్ళిపోగా, శ్రీ ఎస్. మాలకొండారెడ్డి, శ్రీ వి. వి. రాఘవాచారి ఆక్షేపణ తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రతిపాదిస్తున్నప్పుడు మంత్రులు, సభ్యులు బయటికి వెళ్ళకుండా చూడాలని వారు చైర్మన్‌ను కోరారు.

సభా నాయకుడు ఈ విషయాన్ని తన సహచరులకు తెలియజేస్తానని చైర్మన్ చెప్పారు.

## నాటికల పోటీలలో గెలుపొందిన బాలలకు బహుమతి ప్రధానం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

దిల్‌సుఖ్‌నగర్ కాలనీలోని రవీంద్ర బాలానంద సంఘం ఇటీవల జరిపిన సంగీత నృత్య నాటిక క్రీడల పోటీలలో విజేతలకు బహుమతులందజేయడంతోపాటు యీ నెల 11వ తేదీన రవీంద్ర భారతి మినీ థియేటరులో ఏర్పాటైన ఉత్సవానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు తంగు సెక్రటరీ శ్రీ ఇ. భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. బాలల విశ్వాసంతోపాటు బాలానంద సంఘాలు చేస్తున్న కృషిని ఆయన శ్లాఘించారు. రేడియో అన్నయ్య వ్యాయపతి రాఘవరావు ప్రసంగిస్తూ వాడవాడల్లో బాలానంద సంఘాలు వర్ధిల్లాలని పిల్లలు త్వరలో సర్వతోముఖ పురోగతికి తోడ్పడాలని ఆయన ఉద్బోధించారు. అంతకు పూర్వం శ్రీ నోబిల్ ప్రార్థన గీతం పాడారు. శ్రీ జి. రామకృష్ణారావు సభికులకు స్వాగతం చెప్పారు. సంఘం కార్యదర్శి శ్రీ ఎం. సుబ్బారావు సంఘ కార్యకలాపాలను వివరించారు. గేయకవి శశి శ్రీ రవీంద్రుని పై రచించిన 'పుష్పాంజలి' కవితాగానం చేశారు.

నృత్య శిఖర డైరెక్టరు శ్రీమతి సుమతి కౌశల్ బహుమతి ప్రధానం చేశారు.

రణశ్రీ బాలానంద సభ్యులు శ్రీ రమేష్ రచించిన 'పశ్చాత్తాప శక్తి', శ్రీ ఎం. సుబ్బారావు రచించిన 'రాతి మేడలు' అను నాటికలను ప్రదర్శించారు. ఇతర నృత్యం, లలిత సంగీతం కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు.

వీటిలో పాల్గొన్నవారు వి జి. మధుసూదనరావు ఆర్. శ్రీకాంత్, ఆర్. రమణకుమార్, ఎస్.వి. అనంతకృష్ణ, ఎం. వి. సత్యనారాయణమూర్తి, ఎం.ఎస్.వి. కామేశ్వరరావు ఎం. వి. నీలామహాలక్ష్మి, ఎస్ నీలామహాలక్ష్మి, ఎం.భాగ్యలేఖ ఐ విజయలక్ష్మి, వై. శాంతా, వి రాజేశ్వరి, అరుణ బి. విజయ.

కార్యదర్శి శ్రీ సుబ్బారావు వందన సమర్పణగావించారు జనగణమనగీతంతో కార్యక్రమం ముగిసింది.

# వ్యవసాయ పథకాలకు స్విట్జర్లాండ్ సహాయం

## ఒప్పందంపైన సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కేరళలో వ్యవసాయాభివృద్ధికిగాను స్విట్జర్లాండ్ భారత దేశాలు ఉమ్మడిగా చేపట్టిన ప్రాజెక్టుకు దాదాపు 37లక్షల రూపాయలు, స్విట్జర్లాండ్ ప్రభుత్వం సహాయంగా ఇవ్వబోతున్నది ఇందుకు వీలు కల్పించే ఒప్పందం పైన ఇక్కడ ఈ వేళ సంతకాలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వఅర్థిశాఖలో సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. టి. బంబావాలే, భారత దేశంలో స్విస్ రాయబారి శ్రీ ఆర్. ఫెస్లర్ లు సంతకాలు చేశారు.

స్విస్ ప్రభుత్వం ఇచ్చే సహాయంలో దాదాపు 11 లక్షల రూపాయలు, ఆ దేశం పంపే వ్యవసాయ నిపుణులకోసమయ్యే ఖర్చులకింద వినియోగిస్తారు.

కేరళలో ఈ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టును, స్విట్జర్లాండ్ ప్రభుత్వపు సాంకేతిక సహకారంతో 1963జులైలో ప్రారంభించారు. మొదటిఘట్టం పనికి స్విస్ ప్రభుత్వం దాదాపు 18 లక్షల రూపాయలు సహాయం చేసింది. ముప్పాళ్ళ అనేచోట ప్రభుత్వానికిచెందిన 500 ఎకరాల భూమిలో ఈ ప్రాజెక్టును చేపట్టారు. రెండవ ఘట్టం పనికిగాను స్విస్ ప్రభుత్వం 23లక్షల 50వేలరూపాయలు ఇచ్చింది. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిమిత్తం 25లక్షల రూపాయలు ఖర్చుచేయగలమని హామీఇచ్చింది


## అమ్మకము

రాజీబాగ్ సమీపమున 75/2రకూల్ పురాలో 3000చ. గజములస్థలంఅమ్మబానికి గలదు. గోపిశెట్టి శంకరయ్య యజమానితో సంప్రదించండి.

ఫోన్: 73444

(SILWER)

## అమ్మకం ప్రకటన

వాక్లయింట్లు దిగువ తెల్పిన ఆస్తిని, హైదరాబాద్ సోమాజిగూడ నివాసి గులామ్ దస్తగిర్ కుమారుడు శ్రీ గులామ్ గౌసుద్దీన్ నుండి కొనుట నిశ్చయించుకొని ధరావతు పైకంకు చెల్లించి యున్నారు. ఈఆస్తివిషయంలో ఎవరికైన ఏవిధమైన హక్కు, ఆక్షేపణ దస్తావేజు, వాటా తాకట్టు లేదా మరే ఇతర విధంగానైన అభ్యంతరములున్న యెడల ప్రకటన తేది నుండి వారం రోజుల లోపు బాకుతెల్పగలరు. గడువు దాటిన తర్వాత అమ్మకం దస్తావేజు వ్రాయించుకొని, రిజిష్టర్ చేయించుకోబడును.

ఆస్తి వివరం:- హైదరాబాద్ జిల్లా, నగరం, (అర్బన్ తాలూకా, ఖైరతాబాద్ (గ్రామం) సోమాజిగూడలోదిగువ పరిహద్దులలోని సర్వేనెం: 153 (పార్ట్) మొత్తం 1.991 చ. గజముల విస్తీర్ణపు వ్యవసాయేతర భూమి. ఉత్తరం: "వన్నీ మోర్" ఇలు నెం: 6-3-664, దక్షిణం: నవాబ్ జాఫర్ అలీఖాన్ భార్య శ్రీమతి అమీనాబేగం, గారికి చెందిన ఖాళీస్థలం, తూర్పు: కలోనల్ ఖాజా జావయీద్ గారికి చెందిన ఖాళీస్థలం. పశ్చిమం:- పంజాగుట్టకు పోయేపబ్లిక్ రోడ్ మరి మల్లీలు

నెంబర్లు:- 6-3-664/ఎ, మరియు ఖాళీస్థలం.

అలీ అదిల్

అడ్వొకేట్

751/2 బ్యాంక్ వీధి

సుల్తాన్ బజార్ హైదరాబాద్

(ఫోన్: 46455)

(ఆర్-5861)


## కృష్ణాపురంలో పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

కోదాడు, ఫిబ్రవరి 15

కోదాడు పంచాయతి సమితిలోని కృష్ణాపురం తుమ్మవరం గ్రామాలలో నిర్మించిన మూతన పాఠశాల భవనాలకు సమితి అధ్యక్షుడు శ్రీ కె. జితేంద్రరెడ్డి ఈ నెల 12వ తేదీన ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంలో తుమ్మవరం గ్రామంలో జరిగిన సభకు సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ యం. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సభకు హాజరైన ప్రముఖులలో సమితి బి. డి. వో. శ్రీ మోహన్ రావు సమితి ఉపాధ్యక్షుడు శ్రీ జ అప్పయ్య ప్రభృతులు కలరు, ఉపన్యాసాల అనంతరం వినోద కార్యక్రమాలు జరిగాయి.

## వేములవాడ రవీంద్ర యువజన గ్రంథాలయం

వేములవాడ, ఫిబ్రవరి 15

వేములవాడలోని రవీంద్ర యువజన గ్రంథాలయం మూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు జి. చంద్రమౌళి జి వి ఆర్. సుధాకర్ రావు. కార్యదర్శి శ్రీ ఈశ్వరగారి పరహరిశర్మ సహాయ కార్యదర్శి శ్రీ, కె. హనుమండ్లు కోశాధికారి శ్రీ బి. గట్టయ్య. సభ్యులు: శ్రీయుతులు పురాణం రామచంద్ర గోవర్ధన్ మాధవ్. అప్పాల సాంబయ్య గుమ్మి పుల్లయ్య. ప్రకాశ చంద్రమౌళి ఆర్. లింగయ్య వి. నరహరిశర్మ. యన్. వెంకటేశ్వరరావు యన్. సూర్యధర్ రాజు.

### బీడీ కార్మిక సంఘం

స్థానిక బీడీ కార్మిక సంఘ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ గుమ్మి పుల్లయ్య. కార్యదర్శి శ్రీమతి బండారు నరసమ్మ కోశాధికారి శ్రీమతి లింగి రుక్కమ్మ సహాయదార్లు శ్రీ ఆర్. కొండయ్య శ్రీ యం. రాజిరెడ్డి.

## ఆదిలాబాద్ ఆస్పత్రిలో శిశువికిత్సా విభాగం ప్రారంభోత్సవం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 15

ఆదిలాబాద్ పౌరులు విశాలంఇచ్చిన ధనంతో స్థానిక ఆస్పత్రిలో నిర్మించిన శిశువికిత్సాది విభాగానికి రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేసారు.

50 వేల రూపాయల వ్యయంతో ఈ విభాగాన్ని నిర్మించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా కలెక్టర్ శ్రీ కె. రంగారావు అధ్యక్షత వహించారు.

# ఏనోదంపన్నులో ఒక శాతం నాటకరంగానికి వినియోగం

## నగరంలో నాటకసంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ ప్రభుత్వానికి గుమ్మడి సూచన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 15

జంట నగరాలలోని కళాశాలలు కళాభిమానుల ఆధ్వర్యాన ఏర్పాటైన సాంస్కృతిక సంస్థ కళాపూర్ణకు ప్రముఖ సినీనటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు గత రాత్రి రవీంద్ర భారతిలో జరిగిన సభలో ప్రారంభోత్సవంచేస్తూ తెలుగు నాటకరంగం అవరోహణంలోనే పూర్వపు ఔన్నత్యాన్ని అందుకొనే అవకాశాలు కనుచూపు మేరలోనే ఉన్నాయన్నారు.

ఆంధ్రరాజధాని నగరంలో చలనచిత్ర పరిశ్రమకు సముచితస్థానం కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం గైకొంటున్న చర్యలను ఆయన ప్రస్తావించి ప్రభుత్వం చేస్తున్న కృషి దృష్ట్యా ముత్రాసు నగరంలో స్థిరపడిన తెలుగు సినీనటులు రెండు మూడు సంవత్సరాలలో భాగ్యనగరానికి, శాశ్వతంగా తరలిరావడం ఖాయమని అన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధి చెందడంవల్లనూ రంగస్థలానుభవం గడించిన నటీనటులు సినీ పరిశ్రమలో ప్రవేశించడంవల్లనూ తెలుగువాడలో నాటకరంగం అభివృద్ధికి అంతరాయ మేర్పడిందన్న వాదులేకపోలేదనీ అన్నారు. ప్రజలో ఈలభి పాయం బలపడడానికి నేడు తెలుగు నాటకరంగం ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులు శాలపరిస్థితులు మరింత దోహదం చేసాయని శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఒక్క ఆంధ్రదేశంలోనే ఈ పరిస్థితి నెలకొందని మిగతారాష్ట్రాలలో నాటకరంగం ప్రభావం మూడు పూవులు ఆరు కాయలుగా విలసిల్లుతున్నదని అన్నారు.

మద్రాసులోఉన్న తెలుగు సినీనటులకు తమ నాటకరంగానికి ఇతోధికంగా సేవచేయాలన్న శ్రద్ధాసక్తులు ఉన్నప్పటికీ వారికి అందుకు తగిన అవకాశాలు వనరులు అందుబాటులో లేవని ఈ కారణంవల్ల వారు నాటకశకళకు ఆశించినంతగా సేవచేయలేక పోవడమవుతున్నదని ఆయన అన్నారు. ఆంధ్రరాజధాని నగరంలో స్థిరపడిన తర్వాత నాటకరంగాల అభివృద్ధికై కృషిచేయాలన్న ఉద్దేశం లో వారు ఉన్నట్టు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు తెలిపారు.

ఆంధ్రనాటకరంగం అభివృద్ధికి కృషిచేయు నాటకసంఘాలు అధికసంఖ్యలో ఏర్పాటుచేయాలని కళాశాలలకుఆయన విజ్ఞప్తి చేసారు జిల్లా, తాలూకా ముఖ్యకేంద్రాలలో నాటక ప్రదర్శనశాలలు ఏర్పాటుచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ వీటిని నిర్మించడానికిఅంగీకృషికి శక్తికొలదితోడ్పడవలసిందని ప్రభుత్వానికి స్థానికసంస్థలకు కళాభిమానులకు ఆయన సూచించారు. వినోదపన్ను ద్వారా సమకూరే ఆదాయంలో ఒక శాతం మొత్తాన్ని నాటకరంగం అభివృద్ధికై జరిగే కృషికివినియోగించవలసిందని ప్రభుత్వాన్ని కోరారాయన.

శ్రీమతి విజయలక్ష్మి కన్నారావు ప్రార్థనతో ప్రారంభమైన ఈ సభకు రాష్ట్ర అబ్కారిని మద్యనిషేధశాఖల మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు అధ్యక్షత వహిస్తూ ఉన్నతమైన ఆశయాలు ఆదర్శాలతో కళాపూర్ణ (సాంస్కృతిక సంస్థ) అవతరించిందన్నారు అతకుముందుసంస్థ అధ్యక్షుడు రాష్ట్రాధాది గ్రామపరిశ్రమలబోర్డుఅధ్యక్షుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ముఖ్యఅతిథులకు సభికులకు స్వాగతంచెప్పి కళకు సేవచేయడమే కళాపూర్ణ లక్ష్యమని అన్నారు.

సంస్థ కార్యదర్శి శ్రీ వేటూరి సుందరరామమూర్తి (ఆంధ్రజనత సంపాదకుడు) వందన సమర్పణచేస్తూ కళాపూర్ణ సంస్థ ఆధ్వర్యాన ప్రతి నెలా ఒక సాంస్కృతిక కార్యక్రమం జరుగుతుందని అన్నారు. వచ్చే ఉగాది నాడు. రోజుఅంతా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయనీ, వాటిలో కూచిపూడి భరతనాట్యప్రదర్శనాలు భువన విజయం కవితా పదస్సు ఉంటాయనీ ఆయన తెలిపారు.

అంతకుముందు శ్రీ సి. నారాయణ రెడ్డి ప్రసంగించారు. అనంతరం జరిగిన హరిశ్చంద్ర నాటక ప్రదర్శనంలో హరిశ్చంద్ర, చంద్రమతి భూమికలను శ్రీయుతులు మద్దూరి సత్యనారాయణ బుర్రా సుబ్రహ్మణ్యశర్మ నిర్వహించారు.

కళాపూర్ణ సంస్థకు ఈ క్రిందివారితో కార్యవర్గం ఏర్పాటైనది.

గౌరవ అధ్యక్షులు రాష్ట్రమంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు అధ్యక్షుడు రాష్ట్రాధాది గ్రామ పరిశ్రమలబోర్డు చైర్మన్ శ్రీ భాట్టం శ్రీరామమూర్తి కార్యదర్శి ఆంధ్ర జనత ఎడిటర్ శ్రీ వేటూరి సుందర రామమూర్తి అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మద్దూరి సత్యనారాయణ.

ఈ సభకు హాజరైన ప్రముఖులలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీమతి కాసు రామమ్మ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రమంత్రులు శ్రీయుతులు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి రుద్రరాజు రామలింగరాజు. శాసన సభ్యుడు మరుపిళ్ళ చిట్టి ప్రభృతులు కలరు.

## రాఘవాపురం, పెద్దపేట లైను తనిఖీ

జాజీపేట ఫిబ్రవరి 15

బల్హార్ షా విభాగంలో రాఘవాపురం, పెద్దంపేట స్టేషన్ల మధ్య కొత్త అప్‌లైనుమ వివరంగా తనిఖీ చేసిన పిమ్మట ఫిబ్రవరి 18వ తేదీన రైల్వేల భద్రత కమిషనరు శ్రీ పి.బి. అయిబర దాని పై ప్రయాణీకుల బండ్ల రాకపోకలకు అనుమతించారు. 145 కిలోమీటర్ల పొడవైన యీ విభాగం రైలు మార్గ సామర్థ్యాన్ని పెంచడానికోగాక బెల్లంపల్లి-రామగుండం ప్రాంతంలో అభివృద్ధిచెందుతున్న రసాయనాలను అదుపొనేటందుకుకూడ జంట మార్గంగా మార్చబడింది. రైల్వే చీఫ్ ఇంజనీరు (కన్స్ట్రక్షన్) శ్రీ ఆర్. యమ్. సాంబమూర్తి, డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఎ. ఆర్. సుందరరాజన్, డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (కన్స్ట్రక్షన్) శ్రీ సి. శ్రీనివాసరావు ప్రభృతులు తనిఖీలో శ్రీ అయిబర వెంబడి వెళ్లారు.

## సిరిపురం గ్రామంలో నూటికి నూరుశాతం పన్నుల వసూళ్ళు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

తూర్పుగోదావరిజిల్లా, శాళ్ళరేవు బ్లాకులోని సిరిపురం గ్రామ పంచాయతీ రంపచోడవరం పంచాయితీ సమితిలోని అన్ని గ్రామపంచాయతీలూ 1967-68వ సంవత్సరానికి, ఆర్థిక సంవత్సరం ముగియడానికి చాలా ముందుగానే పన్నులను నూటికి నూరుపాళ్ళు వసూలు చేశాయి సిరిపురం పంచాయతి 1967 మే 11వ తేదీ నాటికి పన్నులన్నింటినీ వసూలు చేయగా రంపచోడవరం సమితిలోని పంచాయితీలు 1967సెప్టెంబరు 30వ తేదీ వరకు పన్నులనుపూర్తిగా వసూలు చేశాయి, ఆ సంవత్సరంలో రాష్ట్రం మొత్తంమీద పన్నులనూటికి నూరుశాతం వసూలుచేసిన మొదటి గ్రామపంచాయతీ సిరిపురం కాగా మొదటి పంచాయతీ సమితి రంపచోడవరం. పన్నుల వసూళ్ళలో అధికారు, అనధికార్లు చేసిన కృషిని ప్రభుత్వం శ్లాఘించింది.

# ఆల్ సెయింట్స్ స్కూల్ టీచర్ల నిరవధిక నిరశన దీక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఫిబ్రవరి 15

పమ్మె పొగిస్తున్న ఆల్ సెయింట్స్ స్కూల్ టీచర్లిద్దరు పాఠశాలఎదురుగేట నుండి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు. తొలగించిన టీచర్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు.

చాలామంది విద్యార్థులు టీచర్లకు అనుకూలంగా నినాదాలు చేసారు. ప్రదర్శన జరిపారు. నిరాహారదీక్ష ప్రారంభించిన టీచర్లకు పూలమాలలు వేశారు.

సుమారు 50 మంది టీచర్లు గత మాసం రోజులుగా పమ్మె సాగిస్తున్నారు. పబ్లిక్ పరీక్షలకు వెళ్ళే విద్యార్థులకోసం ఎన్. జి. వోల భవనం వద్ద ప్రత్యామ్నాయంగా తరగతులను కూడా వారు నిర్వహిస్తున్నారు.

నిరాహార దీక్ష తమ ఉద్యమంలో తృతీయ ఘట్టమని టీచర్ల ప్రతినిధి చెప్పారు. తాము నిర్వహిస్తున్న తరగతులకు విద్యార్థులలో అధిక సంఖ్యాకులు హాజరవుతున్నారనికూడా ఆయన తెలియజేశారు.

విద్యార్థుల తలిదండ్రుల సంఘం వారు ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని తగు చర్యా పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

టీచర్స్ గిల్డ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణ మూర్తి ఒక ప్రకటన చేస్తూ టీచర్ల అభ్యర్థనలను మేనేజ్‌మెంటు అంగీకరించే వరకూ సమ్మె కొనసాగగలదన్నారు.

## మంత్రుల పర్యటన

సహకారశాఖామంత్రి శ్రీ కె.విజయభాస్కరరెడ్డి ఫిబ్రవరి 16వ తేదీన కలూరుపాడు వెళ్తారు. మర్నాడు చిత్తూరులో జి

నేడు వారం:
అంజలి
3 రోజులు మాత్రమే నేడు, రేపు, ఆదివారం
రోజు 10-30 గంటలకు ప్రత్యేక ఉదయం ఆట
"సర్వర్ సుందరం"
(తెలుగు)
నాగేశ్, కె ఆర్. విజయ, ఎస్. వి. రంగారావు
రేటు: రు. 0-50, 1-00, 1-40, 1-80
19-2-68 నుండి "పరదేశి"
(కొత్త పిటు)
నాగేశ్వరరావు, అంజలి

టి వోలి
నేడే ప్రారంభం


నేడు 3-30కు మ్యాట్నీ

11వ సంయుక్త వారం!
శక్తి పిక్చర్స్ వారి
ఏస్ ఈవినింగ్ ఇన్ పారిస్

(ఈస్ట్‌మన్ కలర్)
పద్మిని పూర్, పద్మిని లాటాగూర్, కె ఎస్. సింగ్, డేవిడ్ మదన్ పూరి, పాండే
నిర్మాత, దర్శకుడు: సంగీతం:
శక్తిసామంత శంకర్ జైకిషన్
నవరంగ కృష్ణా
హైదరాబాద్ హైదరాబాద్
మినర్వా - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30
సాదియా ప్రకాష్
బారంగాబాద్ గుల్బర్గా
బి. పరమేశ్వరరావు అండ్ కో రిలీజ్

27వ సంయుక్త వారం!



# రష్యాకు ఏటా 10 వేల వ్యాగన్ల ఎగుమతి

## ఉభయదేశాలమంత్రులచర్చలఫలితంగా ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (యు ఎన్ ఐ) వచ్చే ఎనిమిదేళ్ళలో మన దేశం రష్యాకు యేటా పదివేల వ్యాగన్లను ఎగుమతిచేస్తుంది.

సోవియట్ విదేశ వాణిజ్యమంత్రి శ్రీ పాత్రోలిచెవ్; రైల్వేలమంత్రి శ్రీ ఎ.ఎన్. పూజారీ వాణిజ్యమంత్రి శ్రీ దినేశ్ సింగ్, పరిశ్రమాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ కె.వి. రఘువీరారెడ్డి జరిపిన చర్చలఫలితంగా ఈ ఒప్పందం కుదిరినది.

ఈ వ్యాగన్ ఎనిమిది చక్రాలు కలవిగా ఉంటాయి. ఈ మధ్యకాలంలో రష్యాకు రెండు లక్షల టన్నుల ఉక్కు సరఫరా చేయడానికి ఒప్పందం కుదరడం, ఇప్పుడు ఈ ఒప్పందం కుదరడంతో మన దేశంలో వ్యాగన్ల పరిశ్రమకు మంచి ప్రోత్సాహం లభిస్తుంది.

ఈ ఎగుమతి ప్రభుత్వ వ్యాపార సంస్థ ద్వారా జరగవలసి వస్తుంది. ఈ పని త్వరలోనే మొదలు పడి సరఫరాలు ప్రారంభిస్తారు.

## ఎన్. టి. రామారావుకు నగర సభలో ప్రముఖుల ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 15

"పద్మశ్రీ" బిరుదు లభించిన సందర్భంలో శ్రీ ఎన్ టి. రామారావుకు దివ్యశక్తి ఫిల్మ్స్, నేషనల్ అవార్డ్ పిక్చర్స్ ఉపాఫిల్మ్స్ తరపున నేటిసాయంకాలం నిజామ్ క్లబ్ ఘనసన్మానం జరిగినది. సభకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షత వహించారు.

ఉపాఫిల్మ్స్ శ్రీ పి. సత్యనారాయణ శ్రీ రామారావుకు సన్మానపత్రం, శాలువ సమర్పించారు. పలు సంస్థలు నిర్మాతలు, దర్శకుల తరపున రామారావుకు పూలమాలలు వేశారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ శ్రీరామారావుకు రాష్ట్రపతి "పద్మశ్రీ" అవార్డు నివ్వడం ఎంతో సముచితగా ఉన్నదని ఈ అవార్డు ఆయనకు లభించడంలో ఆశ్చర్య జరిగినదనటే అతిశయోక్తి కాదని అన్నారు. తమ నటన ద్వారా శ్రీ రామారావు అందరి అభిమానం చూరగొన్నారు. శకాధిక చిత్రాలలో నటించి కూడా నిరాడంబరుడుగా మారడానికి ఈయన పడిన కృషి ఎంతో గొప్పదని అన్నారు. ఆయన చెక్కిపోకపోవడం హర్షించదగినవిషయం. ఆయన సహజత భావాలు కలవారు. అవసర సమయాలలో ప్రజలకుతోడ్పడటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రాయలసీమ కరువు బాధితులకు సహాయపడినట్టు పాకిస్తాన్ దూరదర్శన్ సమక్షంలో సమర్పించారు. హైదరాబాద్ లో అత్యధుతాతన మైనదేశంలో ఉత్తమమైన థియేటర్ నిర్మిస్తున్నారు. చిత్రపురిలో కూడా కృషి చేస్తున్నారు. ఆయన ఇంకా ఎన్నో ఘనకార్యాలు సాధించాలని కాంక్షిస్తున్నాను. మనిషి కేవలం డబ్బులో జీవించడం గుర్తింపు ముఖ్యం అని అన్నారు.

శ్రీ మల్లాది శివరామశాస్త్రి అశీర్వచనం సమర్పించగా సభ ముగిసింది.

డాక్టర్ దివాకర్ల వెంకటావధాని మాట్లాడుతూ నటునికి రూప సౌష్ఠవం, ఉచ్చారణ సౌష్ఠవం పాండిత్య సంపద మనస్తత్వ వివేకము పాత్రలో తాదాత్మ్యము ఈ ఐదు గుణాలు ఉండాలని రామారావులో ఈ గుణాలన్ని ఉండి కళాపరిపూర్ణతతో శోభిల్లుతున్నారని అన్నారు. ఆయనకు కళాసంపదతోపాటు హృదయ సంపద కూడా ఉండటం పూర్వజన్మ సుకృతమని అన్నారు.

దర్శకుడు సి. ఎస్. రావు మాట్లాడుతూ నటులకి ఉండవలసిన గుణాలను అవధానిగారు చెప్పారని అయితే రామారావు లాక్షణికుల కాలంలో లేడు గనుక ఆయనకున్న మరో గుణాన్ని వారు చెప్పలేదని అది ఏకకాలంలో పరస్పర విరుద్ధమైన పాత్రలమధ్యపాత్రము దైవత్వంలపాత్రను నిర్వహించి మెప్పించగలని అన్నారు. ప్రపంచ కళారంగంలోనే ఇటువంటి ప్రతిభ కానరాదని అన్నారు.

శ్రీ పొట్టూరి సుందరం, శ్రీ యు. విశ్వేశ్వరరావు కూడా ప్రసంగించారు.

శ్రీ రామారావు మాట్లాడుతూ తాను సామాన్యంగా ఉండి నటుడుగా నటరత్నగా పద్మశ్రీగా మారడానికి ప్రజల అభిమానం ఆదరణ కారణమని ఈమనసత వారిది, పరిశ్రమలోని వారిదేనని అన్నారు. ఇలాగే అందరి ఆశీర్వాదాలందుకోవాలి. ఇంకముందు ప్రోత్సాహం పునాదిగా ఉంటే భాగ్యనగరిలో చలనచిత్ర పరిశ్రమను పునరాధికి కాయకక్షులా కృషిచేసి సత్ఫలితాలు కలగేటట్టు చేయగలనని అన్నారు.

శ్రీ పి. ప్రసాద్ వందనసమర్పణ చేశారు. ఆరంభలో శ్రీ చిట్టియ్య స్వాగతం పలికారు. సన్మానం అనంతరం విందు జరిగింది.

## బెంగుళూరులో హిందీ వ్యతిరేక ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

బెంగుళూరు ఫిబ్రవరి 15 (యు. ఎన్. ఐ)

బెంగుళూరులో నేటి మధ్యాహ్నం రాళ్ళు రువ్వుతున్న హిందీ వ్యతిరేక ప్రదర్శకుల గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

నగరంలో అన్ని కాలేజీలను నేటి నుండి నిరవధికంగా మూసివేసినప్పటికీ విద్యార్థులు హిందీ వ్యతిరేక ప్రదర్శనలను కొనసాగిస్తూ ఉన్నారు.

హిందీ ఫిల్మ్స్ ప్రదర్శనం నిరసించాలని సుమారు 800 మంది విద్యార్థులు ఒక సినిమా థియేటర్ ఎదుటనిలబడాలు చేసి హఠాత్తుగా థియేటర్ పై రాళ్ళు రువ్వటం ప్రారంభించారు. పోలీసులు మొదటలాఠీ ఛార్జి జరిపారు కాని ప్రదర్శకుల గుంపు చెదరిపోనందున రెండు బాష్పవాయుగోళాలను ప్రయోగించారు.

## అనాథ బాలుర వసతి గృహంఖాళీగా ఉన్నస్థితి

### ఆదిలాబాద్ జిల్లా మహిళా సంక్షేమాధికారి విచారం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 15

తలిదండ్రులు లేని పేద బాలబాలికల కోసం వెలకొల్పిన వసతిగృహంలో 45 మంది అనాథ బాలబాలికల వసతికోసం కాగా 22 మంది బాలబాలికలు మాత్రమే ఈగృహంలో కలరని 23స్థానాలు ఖాళీగా ఉన్నాయని జిల్లా మహిళా సంక్షేమశాఖాధికారి శ్రీమతి లలిత ఇటీవల జిల్లాపరిషత్ సమావేశంలో వెల్లడించారు.

## త్రిభాషా సూత్రానికి సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ సమర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 15

సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ నేడు త్రిభాషాసూత్రం పట్ల సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించి దానిని నిజాయితీతో అమలుపరచాలనికోరుతూ తీర్మానించినది.

హిందీ హిందీయేతర భాషలవారిపై పడే అసమానమైన భారాన్ని తొలగించడానికి అవసర చర్యలు గైకొనాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

దేశ సమైక్యతను సమగ్రతను బలహీనపరచేదిగా భాషా సమస్యను తయారుచేయరాదని బార్ అసోసియేషన్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

తీర్మానాన్ని శ్రీ ఎస్. శ్రీరాం రెడ్డి ప్రవేశపెట్టారు. శ్రీ యు. లక్ష్మీ మనోహర్ రాజ్ సమర్థించారు. గురుదాస్ కామత్, భగవాన్ దాస్ బాహిరా, అల్వా సత్యనారాయణరావు బి. సత్యనారాయణరెడ్డి తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు.

శ్రీ హరిహరరావు దేశపాండే అధ్యక్షత వహించారు.

## అప్సర - హైదరాబాద్

నేటినుండి ఆదివారం 18తేదీవరకు
రోజూ ఉ: 11-30 ఆట
మనోహర
రాజకుమారి, శివాజీగణేశన్, గిరిజ
సదాశివరావు

## బెంగాల్ గవర్నర్‌కు పార్లమెంటు సభ్యుల అభినందన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15

బెంగాల్ శాసనసభ సమావేశాలలో నిన్న గవర్నర్ వ్యవహరించిన తీరును ప్రశంసిస్తూ పార్లమెంటు సభ్యులు పెక్కురు నుండి నేడు ఆయనకు టెలిగ్రామ్ సందేశాలు

ఈ టెలిగ్రామ్ పంపిన పార్లమెంటు సభ్యులలో శ్రీయుతులు యం. ఆర్. మసాని ఆచార్య కృపలానీ బ్రజరాజ్ మరోక్, దాహ్యాభాయి పటేల్, యం. రత్నస్వామి, కె. యం. లోబో ప్రభు మనూభాయి అమర్చే హరిదయాళ్ దేవగుణ్ ఉన్నారు.

"రాష్ట్రపతి ప్రతినిధియైన మీ పట్ల నిన్న రాష్ట్ర శాసనసభలో సభ్యులు ప్రవర్తించిన తీరు తెలిసి దిగ్భ్రమ కలిగినదని, ప్రజాస్వామిక విధానాలను తుంగలో తొక్కడానికి తీవ్రంగా జరిగిన ప్రయత్నాన్ని ఎదుర్కొని ఈ విధానాన్ని పరిరక్షించడంలో మీరు చూపిన సాహసం, కర్తవ్యదీక్షకు మేము ప్రశంసిస్తున్నాము" అని ఈ టెలిగ్రామ్‌లో చెప్పారు.

## నిజామ్‌సాగర్ ప్రాజెక్టు మరమ్మతునకు చర్యలు

### అసెంబ్లీలో ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ప్రకటనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ఎ.యన్.యస్)

నిజామ్‌సాగర్ జలాశయం పూడికతీసి పెంచడం, పట్టర్లఎత్తు పెంచడం వంటి జలాశయం అభివృద్ధి కార్యక్రమంచేపట్టడానికి ఈ ప్రాజెక్టు ఆయకట్టు రైతుల వద్ద నుండి సుమారు 3 విరాళాలు వసూలు చేయదలచినట్టు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

అయితే ఆంతకుముందు ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి ఈ విషయంపై శ్రీ కె.వి. గంగాధర్ తదితర సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ జలాశయం నుండి పూడికతీసివేసే కార్యక్రమం లాభసాటియైన వ్యవహారంకాదనీ పట్టర్లఎత్తు పెంచడం రిజర్వాయర్ నిండుగా నీరు నిల్వచేయడంవంటి చర్యలకు సరళ రూపాదిస్తున్నామని అయితే ఈ విషయంలో సాంకేతిక నిపుణులఅభిప్రాయం తుదినిర్ణయం గైకొనలేదని చెప్పారు.

# బెంగాల్ పరిస్థితిపై కేంద్ర సమాలోచనలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15 (పిటిఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు పశ్చిమ బెంగాల్ పరిణామాలను గూర్చి చర్చించి అనుసరించదగు కార్యాచరణ విధానంపై నిర్ణయం గైకొనడానికి నేడు మంత్రివర్గం సమావేశాన్ని ఏర్పాటు చేసారు

చర్చలు 45 నిముషాల పాటు సాగాయి. పశ్చిమ బెంగాల్ గురించే గాక ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో ఏర్పడిన పరిణామాలనుగురించి కూడా చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

మంత్రివర్గాలు అస్థిర పరిస్థితుల నెదుర్కొంటున్న రాష్ట్రాల గురించి ఒకే విధానాన్ని అనుసరించాలని ప్రధాని కోరుతున్నట్టు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్ కు సంబంధించినంతవరకు రాజకీయ రాజ్యాంగ సంబంధమైన వ్యవహారాలపై గవర్నర్ నివేదిక కోసం ఎదురుచూడాలని కేంద్ర మంత్రివర్గ సభ్యులు అభిప్రాయపడినట్టు తెలిసింది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ కేంద్ర కేబినెట్ కార్యదర్శికి నివేదిక సమర్పించడంలో నిన్న అసెంబ్లీలో జరిగిన సంఘటనల గురించి జరిగినదిజరిగినట్లుగా వివరించి ఉంది. అయితే గవర్నరు శ్రీ ధర్మవీర అన్ని అంశాలనూ పరిశీలించి సమగ్రమైన నివేదిక పంపుతారు.

### లోక్‌సభలో చర్చకై ప్రతిపక్షాల అభ్యర్థన

పశ్చిమ బెంగాల్ లో ఏర్పడిన రాజ్యాంగ ప్రతిష్టంభన గురించి సభ తక్షణం చర్చించాలని ప్రతిపక్షాలవారు కోరారు. అయితే తమ వాయిదా తీర్మానాన్ని చర్చకు స్వీకరించాలని కమ్యూనిస్టులుకోరగా తమ కాల్ అటెన్షన్ నోటీసు ఆధారంగా చర్చ జరుగాలని జనసంఘ సభ్యులు కోరారు.

దేశీయాంగమంత్రి సభలో హోదాలు కానందువల్ల కార్యక్రమాలలో లేక వ్యాయకాలమంత్రులలో పశ్చిమ బెంగాల్ పరిస్థితి గురించి ప్రకటన చేయాలని శ్రీ ఎస్.ఎం. జోషి (ఎస్.ఎస్.పి) శ్రీ అమియబోస (ఫార్వర్డ్ బ్లాక్) కోరారు.

జనసంఘ సభ్యుడు శ్రీ శ్రీచంద్ గోయల్ అసెంబ్లీలో జరిగిన సంఘటనలను నిరసించారు.

పశ్చిమ బెంగాల్‌లో కేంద్రంరాష్ట్రపతి పాలన ఏర్పాటు చేయదలచిందా లేక శాసనసభ సవ్యంగా పనిచేయడానికి ఏ పార్టీ కూటమికి మద్దతు ఇస్తుందో స్పష్టంగా చెప్పాలని కేంద్రప్రభుత్వ మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రతిపక్షాలవారు కృతనిశ్చయంతో ఉన్నారు

గవర్నరు రెండు నివేదికలు పంపారని ఒకటి అసెంబ్లీ సంఘటనలగురించి మరొకటి పోలీసుల లాఠీచార్జీ బాష్పవాయు ప్రయోగానికి దారితీసిన సంఘటన గురించి వ్రాశారని తెలియవచ్చింది.

ప్రజాస్వామిక విలువల పరిరక్షణకు నిబద్ధతతో నిలిచి కర్తవ్య నిర్వహణ పాటిస్తున్న గవర్నరు ధర్మవీరను అభినందిస్తూ శ్రీయుతులు కృపలానీ మసాని, మరోక్, దయాభాయిపటేల్ తదితరులు ఆయనకు అభినందన టెలిగ్రాములు పంపారు.

కేంద్రం ముందున్న మార్గాలు రెండు అసెంబ్లీని రద్దుచేసి స్వీకరులపై అవిశ్వాస ప్రకటనకు వీలుగా నిబంధనలు మార్చడమో లేదా అధ్యక్షపరిపాలనను ఏర్పాటుచేసి మధ్యంతర ఎన్నికలు జరపడమో బెంగాల్ శాంతిభద్రతల సంఘటన ఈమార్గాన్నే కోరతున్నది

శ్రీ చవాన్ బహుశా సోమవారం నాడు పశ్చిమబెంగాల్ విషయమై ప్రకటన చేయవచ్చు.

## వేజ్‌బోర్డు సిఫార్సుల అమలుపై చర్చకు త్రైపాక్షిక సమావేశం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15 (పిటిఐ)

జర్నలిస్టులు జర్నలిస్టేతర వేజ్‌బోర్డు సిఫార్సులను అమలుపరిచే విషయమై చర్చించడానికిగాను ఈ నెల 17వ తేదీన ఢిల్లీలో కేంద్ర కార్మికశాఖమంత్రి శ్రీ వి. కృష్ణమాచారి త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు.

## లోక్‌సభలో బడ్జెట్‌పై హక్కుల తీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 యు ఎన్ ఐ

లోక్‌సభలోని ప్రముఖ పార్టీలకు చెందిన శ్రీరామకృష్ణ బజాజ్ ప్రతిపాదించిన కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానాన్ని లోక్‌సభ నేడు తిరస్కరించింది. ఈ తీర్మానాన్ని ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి వ్యతిరేకించారు.

కేవలం పోషించడానికే తాను అమెరికా గూఢచారి సంస్థను డిసెంబరు స్వీకరిస్తున్నట్టు ఆరోపించిన శ్రీ ఉపాధ్యాయ "అబద్ధాలకోరు" అని పార్లమెంటు సభ్యులకు బజాజ్ తెలుపు వారాలు.

సభ్యుల హక్కులను కాపాడడం చాలా అవసరం. అయితే పొరుగు సభ్యులకు కూడా అంతే ప్రాధాన్యత ఉన్నది అని శ్రీ మొరార్జీ చెప్పారు.

## రాష్ట్రం నుండి మిర్చి ఖరీదుకు ఆహారధాన్యాల కార్పొరేషన్‌కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15 పిటిఐ

ఆంధ్రప్రదేశ్‌లో మిర్చిధరలను స్థిరీకరించడానికి గాను ఆహార ధాన్యాల కార్పొరేషన్ మిర్చి కొనుగోలు చేసే ఏర్పాట్ల గురించి చర్చించడానికి మిర్చి ఉత్పత్తి దారుల సంఘం ప్రతినిధి వర్గం ఒకటి నిన్న కార్పొరేషన్ అధికారులను కలుసుకున్నది

ఈ సందర్భంలో మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఆహార శాఖ సహాయ మంత్రి శ్రీ పి దేసు కూడా కలుసుకున్నారు.

## వియత్నామ్‌లో శాంతి సాధనకు అవకాశాలు

ప్యారిస్ ఫిబ్రవరి 15 (రాయిటర్)

అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ బి. జాన్సన్ ఉత్తర వియత్నామ్ రాయబారితోనూ ప్రతినిధి బృందాలతోనూ వేర్వేరుగా జరిపిన చర్చలు ఫలితంగా వియత్నామ్‌లో శాంతిస్థాపనకు అవకాశాలు కలిగాయి.

చర్చల వివరాలు గురించి చెప్పడానికి అధికారులు నిరాకరించినప్పటికీ ఉత్తర వియత్నామ్ రాయబారి మాయిబాన్‌తోతో జరిగిన సంభాషణలు ఉపయోగకరంగా ఉన్నాయని విషయజ్ఞులు చెప్పారు.

# డి. యం. కె. ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి

## భాషాసమస్యపై రాజ్యాంగవిరుద్ధమైన తీర్మానం ఆమోదించినందుకు లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (యుఎన్ఐ)

భాషా సమస్యపై అసెంబ్లీలో రాజ్యాంగ విరుద్ధమైన తీర్మానం ఆమోదించినందుకు మద్రాసులోని డి.యం.కె ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని నేడు లోక్‌సభలో కాంగ్రెసు సభ్యుడు హిందీ వాది వీరేంద్ర గోవిందదాస్ కోరారు.

రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ గోవిందదాస్ పై విధంగా అన్నారు.

భాషాపరిధానాన్ని పునః పరిశీలించాలని ప్రజలలో ఏకత్వం పెంపొందించడం కూడా భారం పడకుండా చూడాలనీ జాతీయ సమైక్యతకు కళంకం వాటిల్లకుండా చూడాలనీ రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో పాల్గొన్న సభ్యులు కోరారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ యస్ యమ్. జోషి నేడు లోక్‌సభలో ప్రసంగిస్తూ ఇంగ్లీషు మరియు వెంటనే ప్రాదేశికాలని హిందీ తోపాటు ప్రాంతీయభాష ఈరెండూ పాలనలో సమాన అధికార భాషలుగా ఉండాలనీ కోరారు.

రాష్ట్రాలజనాభాసంఖ్యనుబట్టి అధికారంగా కేంద్రప్రభుత్వోద్యోగాలలో నియామకం జరగాలని రాజ్యసభలో శ్రీ పతి సి. అన్నారాజా సూచించారు

లోగడ పార్లమెంటు సమావేశాలలో ఆమోదించిన అధికారభాషా చట్టంలోని లోపాలను సవరించి దక్షిణాదిలోహిందీ భాషను ఉత్తరదేశంలో ఇంగ్లీషును ఐచ్ఛిక సమానంగా లోధించాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులుగా నియామకంలో దక్షిణాదివారికిగల అదనపు అవకాశాన్ని భారాన్ని తొలగించాలని లోక్‌సభలో కాంగ్రెసు సభ్యుడు యస్. పి. చేంగ లాయబాయుడు కోరారు.

ప్రభుత్వం విదేశాంగ విధానం దేశంలోని అంతరంగిక సమస్యలనేటి అవలంబిస్తున్న విధానం మొత్తం మీద సవ్యంగానే ఉన్నప్పటికీ కొన్నిలోపాలు కూడా ఉన్నాయని రాజ్యసభలో కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి సీతాయుద్ధవీర్ అన్నారు

విదేశాల నుండి ఆహార ధాన్యాలు దిగుమతి అలేసనిగా కొనసాగించవలసి రావడం ప్రధాన్యాన్ని ధోరణి అరికట్టలేక పోవడం విపరీతంగా పెరిగిపోతూ ఉన్న నిరుద్యోగం ప్రభుత్వ నిధానాలు వైఫల్యానికి ఉదాహరణలని ఆమె అన్నారు.

తినడానికి తిండి కట్టుకొనడానికిబట్ట లాంటి కనీస అవసరం వస్తువులే కాస్త సమైన ధరకు లభించడం ఎంతో అవసరమని శ్రీమతి సీతాయుద్ధవీర్ అన్నారు.

## లోక్‌సభలో బడ్జెట్‌పై హక్కుల తీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 యు ఎన్ ఐ

లోక్‌సభలోని ప్రముఖ పార్టీలకు చెందిన శ్రీరామకృష్ణ బజాజ్ పై ఆతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఉపాధ్య ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానాన్ని లోక్‌సభ నేడు తిరస్కరించింది. ఈ తీర్మానాన్ని ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి వ్యతిరేకించారు.

కేవలం పోషించడానికే తాను అమెరికా గూఢచారి సంస్థను డిసెంబరు స్వీకరిస్తున్నట్టు ఆరోపించిన శ్రీ ఉపాధ్య "అబద్ధాలకోరు" అని పార్లమెంటు సభ్యులకు బజాజ్ తెలుపు వారాలు.

సభ్యుల హక్కులను కాపాడడం చాలా అవసరం. అయితే పొరుగు సభ్యులకు కూడా అంతే ప్రాధాన్యత ఉన్నది అని శ్రీ మొరార్జీ చెప్పారు.

# అక్రమంగా బంగారం తెచ్చిన బ్రిటిష్ విమానం జప్తు

## విచారణ తర్వాత కస్టమ్స్ కలెక్టరు ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (పిటిఐ)

గత సెప్టెంబర్ నెలలో పాలం విమానాశ్రయంలో పట్టుబడిన 106 బంగారు కడ్డీలను ఆకస్మికంగా తీసుకువచ్చిన బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానాన్ని జప్తు చేయవలసినదిగా ఢిల్లీ కస్టమ్స్ ఏక్సైజ్ కలెక్టర్ నేడు ఉత్తర్వు చేశారు.

బి.ఒ.ఎ.సి. బుద్ధిపూర్వకంగా కాదనీ, భారత విదేశమారక దవ్యనిబంధనలను కస్టమ్స్ చట్టాలను ఉల్లంఘించినదని కలెక్టర్ ఆర్. ప్రసాద్ నిర్ణయించారు.

బి.ఒ.ఎ.సి కంటే ప్రఖ్యాతి విమాన యాన సంస్థ బంగారాన్ని బంగారమని తెల్పకుండా దొంగచాటుగా ఈదేశ నియమ, నిబంధనలను, తమ సంస్థ నియమ నిబంధనలనుఉల్లంఘించి 1967 ఏప్రిల్-ఆగస్టు మధ్యకాలంలో ఐదు నెలల లోగానంగల బరువుగల బంగారాన్ని అరుదుగా మనదేశానికి దాటి తరలించి చేరవేయడం లోపమని మని కానుకరించిన దర్యాప్తు బంగారం గురించి తెల్పకపోవడం పొరపాటున జరిగినదికాదని నెల డైనదని కలెక్టర్ ప్రకటించారు.

నిరుకు జప్తీకాక బి.ఒ.ఎ.సికి ఐదు లక్షల రూపాయల జరిమానా కూడా విధించారు.

బంగారాన్ని 25 లక్షల 25 వేల రూపాయలు చెల్లించి దానియజమానులు విడిపించుకోవచ్చు.


నేడే మ్యాట్నీ ఆటతో ప్రారంభం
సంభాష్ ముషీరాబాద్, హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30
సత్య మేజయం
కాంతారావు రాజశ్రీ, గుమ్మడి, శోభన్‌బాబు వాణిశ్రీ

RAHAT MAHAL
ఫోన్: 32647
నేటి నుండి
ఐయాన్ ఫేమింగ్స్


వయోజనులకు మాత్రమే (టెక్నికలర్)
రోజూ 3 ఆటలు: 3.30, 6.30, 9-30.

6వ సంయుక్త వారం
కుటుంబానికి వినోదమిచ్చే మహత్తర చిత్రం
వానూ స్టూడియోస్ వారి
పుణ్యవతి

దర్శకత్వం: దాదామిరాసి
నాగి పద్మశ్రీ ఎన్. టి. రామారావు, పద్మశ్రీ సావిత్రి, ఎస్. వి. రంగారావు, పద్మశ్రీ భానుమతి.
సాగర్
హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
జగతీ పిక్చర్స్ రిలీజ్

21వ సంయుక్త వారం
అత్యుత్తమమైన తెలుగు బాణీ చిత్రంగా చేసే అతిమానవ కృత్యాలుగల చిత్రం
నవకేతన్స్ "జూయెల్ థీఫ్"
సంగీతం: ఎస్. డి. బర్మన్ నిర్మాత: దేవానంద్
దర్శకత్వం: విజయానంద్

దేవానంద్, సాధన, వైజయంతిమాల, పద్మశ్రీ అశోక్ కుమార్, తనూజ.
రాయల్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30
లీండాస్ - గుల్బర్గా
విజయదీపికా - హన్మకొండ
శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

నేడే మ్యాట్నీ ఆటతో ప్రారంభం
టైగర్ ప్రొడక్షన్స్

అసాధ్యుడు
దర్శకత్వం
విజయలక్ష్మి సెలెక్టు జగత్
అమీర్ పేట లోలాగం హైదరాబాద్ హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
6వ వారం సరోజ - నాంపల్లి
తదుపరి మార్పు ప్రభాత్ - నిజామాబాద్
పూరా రిలీజ్

విజయవంతమైన 19వ సంయుక్త వారం
పద్మశ్రీ యన్. టి. రామారావు నటించిన
"వినోదమే ప్రధానమైన అపూర్వ హాస్యమయ చిత్రం"

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

జయప్రదంగానడుస్తున్న 26వ సంయుక్తవారం

బసంత్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

ప్రభాత్ టాకీస్ - ఖమ్మంమెట్

నేడే చూడండి! నేడే చూడండి!!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

బ్రహ్మచారి

దర్శకుడు: ఎ.వి.సుబ్బారావు తాతినేని రామారావు

అశోక్ హైద్రాబాద్ అంజలి సికింద్రాబాద్ శ్రీనివాస్ వరంగల్

రోజూ 3 ఆటలు:

మ: 2-30, 6-00, 9-30 మ: 2-15, 6-00, 9-30

కాంబినేటరీలు పూర్తిగా చెలవు

విజయవంతంగానడుస్తున్న 7వ సంయుక్తవారం

రీగల్ ఖైరతాబాద్ అప్సర లాల్ దర్వాజ

ప్యారడైజ్ - సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: ఉ: 2-30, 6-00, 9-30

మరియు లక్ష్మి - వరంగల్


2వ పేజీ తరువాయి

50 లక్షలు.

రెవెన్యూశాఖాన ఖర్చు కూడా మొదట 184.42 కోట్ల నుంచి 193.91 కోట్లకు పెరిగింది

1967-68 బడ్జెటులో మొత్తం పెట్టుబడి వినియోగం కింద 40.14 కోట్లు కేటాయించబడినవి. సవరించిన అంచనాప్రకారం ఈ మొత్తం 38.93 కోట్లు అని నిర్దేశించబడింది. పంచవర్ష ప్రణాళికమ్యూట్ చేయటం, జాగీర్దార్లకు చెల్లింపులూ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలు పారిశ్రామిక అభివృద్ధి వగైరా పథకాల ఖర్చుమీద ఈ పెట్టుబడిని వినియోగం భరిస్తుంది.

ఈ పై చెప్పిన వ్యవహారాలను, ఋణాలు, అడ్వాన్సులు పబ్లిక్ రుణం డిపాజిట్లను లెక్కలోకి తీసుకొంటే ఈ ఏడాది 2 కోట్ల 56 లక్షల తరుగుతో ముగియవచ్చునని అనుకుంటున్నాం.

## 1968-69 బడ్జెట్ అంచనాలు

1968-69 బడ్జెట్ అంచనాల్లో, మొత్తం రెవిన్యూ 199 కోట్లు అని, రెవిన్యూఖాతాన ఖర్చు 204.67 కోట్లు అని కేటాయించటం జరిగింది. వచ్చే యేడాది ప్రణాళికకు కేంద్రసహాయం 54 కోటు వుండగలదని ఆశిస్తున్నాం. ఇందులో కేంద్రగ్రాంటు 4 కోట్ల 31 లక్షలు వుండవచ్చు. మనం ప్రతిపాదించిన ప్రణాళికలో రెవిన్యూఖాతాన వినియోగం 14 కోట్లు, 4 లక్షలు రెవిన్యూఖాతాన మిగతవు తరుగు 5 కోట్లు 67 లక్షలు వుండవచ్చు.

1968-69 బడ్జెట్ లో ప్రణాళికకు సంబంధించిన కొన్ని ముఖ్య కార్యక్రమాల ఖర్చును వివరిస్తున్నాను:

(1) వరి విత్తనాలు, ఇతర విత్తనాలు, తెగుళ్లమందులు వీటికొనుగోలుకు 81 లక్షలు.

(2) నీటిపారుదల ప్రధాన ఇంజనీర్ ఆఫీసుమాయిపీలోవున్న పంపింగ్ పథకాలకు 16 లక్షల 19 వేలు ఈ మొత్తం అదనంగా అన్నమాట.

(3) కళాశాలల అధ్యాపకులకు యు.జి.సి. నిర్దేశించిన జీతాలసవరణలు అరవటానికి 48 లక్షలు.

(4) స్కీడవ్ నుంచి కాగితం ఏమీ విరాళంగా లభించకపోతే, జాతీయం చేయబడిన పాఠ్యపుస్తకాలకై కాగితపుకొనుగోలుకు 40 లక్షలు.

(5 మెడ్యూల్డుకులాలు మెడ్యూల్డు జాతులు, మిగతా వెనుకబడిన వర్గాలకు కేంద్ర స్కాలర్ షిప్పుల గ్రాంటుకు 13 లక్షలు.

మొత్తం పెట్టుబడి వినియోగం 33 కోట్లు 63 లక్షలని అంచనావేయబడింది ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్ అంతకాలు 40 కోట్లు 14 లక్షలు సవరించిన అంచనాల ప్రకారం 38 కోట్లు 93 లక్షలు ఋణాలు, అడ్వాన్సులకింద పబ్లిక్ లకుగాను 9 కోట్ల ఒకలక్ష మొత్తం కేటాయించబడింది.

1967-68 సం. 63లక్షల తరుగుతో ప్రారంభమై 2కోట్ల 56లక్షల తరుగుతో అంతం కాగలదని అనుకుంటున్నాం. రెవిన్యూ, ఖర్చు, పెట్టుబడి వినియోగం ఋణాలు, అడ్వాన్సులు, అప్పు డిపాజిట్ వగైరా వద్దుల ద్వారా 1968-69 సంవత్సరం 18కోట తరుగుతో ముగియవచ్చు. ఇందులో కొంతభాగం అదనపు పన్నులద్వారా భర్తీఅవుతుంది ఇక మిగతా మొత్తం ప్రస్తుతానికి అలాగే ఉండవలసి ఉంటుంది.

## సంక్షేమ కార్యక్రమాలు

మన ఆర్థిక పరిస్థితి ఎలోనిరుత్సాహకరంగా ఉన్నప్పటికీ ప్రజలో ఆర్థికంగా పాంఘికంగా దుర్బలంగా ఉన్నవర్గాల వారి సంక్షేమ కార్యక్రమాలకై కేటాయింపులు చేయటం ప్రధానకర్తవ్యంగా ప్రభుత్వం భావిస్తోంది-ఈ కేటాయింపులు పెట్టుబడి తరగతి చెందకపోయినప్పటికీ, ఇంకెక్కువ కేటాయింపులు చేయలేకపోయామంటే, అందుకు కారణం డబ్బు తగినంతగా లేకపోవటమే.

కాలురకుకూడా వెకండరీ స్థాయి వరకు ఉచితవిద్య సమకూర్చాలని ప్రభుత్వం నిశ్చయించింది. అయితేఇందు మూలాన ఏడాదికి జీతాల ఆదాయంలో 75లక్షలు తగ్గుదలవుతుంది. విద్యపై పెట్టే పెట్టుబడి నిధానికి మానవులపై పెట్టే పెట్టుబడే కాబట్టి, ఈ ఖర్చు పూర్తిగా సమర్థనీయమే.

(2) మెడ్యూల్డు కులాల, జాతుల, విముక్తజాతుల సంక్షేమ కార్యక్రమాల కింద ప్రతిపాదనలకై గృహ వసతిని, పిల్లలకు విద్యా వసతులను సమకూర్చేట్టుగా ఒకవసతిగృహాన్ని కొన్ని సంవత్సరాల కాలంలో అమలు పరచటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఇళ్ళస్థలాలను మంజూరుచేయటంతో పాటు, ఈ కులాలవారు ఇళ్లు కట్టుకొనగలిగే దుకుగాను రొక్కపు గ్రాంటులను కూడా మంజూరు చేయటం అవసరం. అందుకని ఇకముందు ఇళ్ళస్థలాల కేటాయింపుతోపాటు, ప్రతివ్యక్తికీ ఇంటికి కావలసిన సామగ్రిని కొనుక్కొనేందుకును 100ల గ్రాంటు నివ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది ఈ గ్రాంటు కొంతవరకు వారికి సహాయపడుతుంది. 1967 డిసెంబర్ 6వ తేదినగాని, ఆ తర్వాతనుంచిగాని ఇళ్ళస్థలాలు మంజూరైన వారందరికీ ఈ సౌకర్యం వర్తిస్తుంది. ఆ తేదీ నుంచి రొక్కపు గ్రాంటు 50ల నుంచి 100ల వరకు పెంచబడింది మెడ్యూల్డు కులాలకు భూమి సేకరణకు, గృహనిర్మాణ పథకాలను కొనసాగించేటట్లు ఇప్పుడు 40 లక్షలకు పెంచబడుతుంది మెడ్యూల్డు కులాల వారి విషయంలో, ఈ కేటాయింపు 5లక్షలకు పెంచబడుతుంది. విముక్తజాతులకు కొత్తగా 5 లక్షలను కేటాయించాలని అనుకుంటున్నాం. అలాగే మెడ్యూల్డు కులాల బోర్డింగ్ గ్రాంటుల కేటాయింపును 121లక్షలనుంచి129లక్షలకు ఈ యేడాది పెంచటమైంది. వచ్చే సంవత్సరం 138 లక్షలకు పెంచబడుతుంది. ఈ ప్రతిపాదనలన్నిటి ఫలితంగా అదనపు ఖర్చుఏడాదికి సుమారు52లక్షల దాకా వుంటుంది.

(3) ఎలాంటి రుసుమూ లేకుండా, అడవులన్నిటిలో ఉచితంగా మేపుకొనటాన్ని అనుమతించటానికిగాను ప్రభుత్వము నిశ్చయించింది. దీనిమూలంగా ఏడాదికి 15లక్షలుఆదాయం తగ్గుతుంది. అలాగే గృహ నిర్మాణంకోసం అడవులన్నిటి నుండి పొరక కొమకుని తీసుకువెళ్ళటానికి కూడా ఎలాంటి రుసుమూ లేకుండా పర్మిట్ల నివ్వటానికి నిశ్చయించింది.

(4) రోడ్లు, పారిశుద్ధ్యంలాంటి వసతులను పౌరదారాబాద్ కార్పొరేషన్ సమకూర్చగలిగేందుకై, కార్పొరేషన్ కు సహాయక గ్రాంటును 9 లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది.

(5) యస్.జి.టి.లు, కాంట్రాక్టర్ సిబ్బంది, వర్క్ చార్జిడ్ సిబ్బంది, ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల సిబ్బంది. అన్ని స్థాయిల ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల ఉద్యోగులందరు, గ్రామోద్యోగులు తదితర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం1968జనవరిలోమళ్ళీఅధికంచేయబడింది. దీని పాలుపరి అదనపు ఖర్చు సుమారు ఎనిమిదిన్నర కోటు ఆర్థిక పరిస్థితి మహాగడ్డుగా వుండటంవలన. ఇందులో 50 శాతం ఉద్యోగుల ప్రావిడెంట్ నిధికి జమకట్టాలని ప్రభుత్వం ఉత్తర్వుచేసింది. ఆర్థిక పరిస్థితులు సానుకూలమివ్వగా వే కరువుభత్యంలోని రొక్కపు భాగం పెంచబడుతుంది.

(6) ఉద్యోగుల కోసం, గృహ నిర్మాణపు ఋణాల మంజూరుకై కేటాయింపును 20 లక్షలకు పెంచాలని ప్రతిపాదించబడింది.

## శాంతి భద్రతలు

ఇటీవల మనకు కలవరపరుస్తున్న విషయం ఒకటి వుంది. ప్రజల శాంతి భద్రతలను భగ్నపరచటం, ఈపంథు వ్యతిరేకశక్తులతో వ్యవహరించడంలో అత్యంత కఠినమైన చర్యలకు తీసుకుంటామని, వివాదాలన్నిటినీ శాంతియుత విధానాలద్వారా పరిష్కరించేట్టు చేస్తామని హామీయిస్తున్నాను.

మనరాష్ట్ర ప్రణాళిక పరిమాణం క్రమేపీ కుంచించుకుపోతోందని గుర్తు చేయవలసిన బాధ్యత నాపై వుంది. 1965-66 లో ప్రణాళికా వ్యయం 105 కోట్లు. తర్వాత సంవత్సరంలో 95 కోట్లకు తగ్గింది. ప్రస్తుతసంవత్సరంలో ఇంకా అంటే 71 కోట్లకు తగ్గిపోయింది. ప్రణాళికా వ్యయంలో రెండు విభాగాలు ఉన్నాయి. ఒకటి కేంద్ర సహాయం, రెండవది రాష్ట్ర స్వంతవనరులు. రాష్ట్రప్రభుత్వపువన్నులను కాగా వినియోగకలోకి తెచ్చుకోటం జరిగింది. కాగా ఈపన్నులు పరిమితమైనట్టివి. కేంద్రసహాయం విస్తారంగాలభిస్తేతప్పలేదా కేంద్రరిసోర్సులు సంపదీ ఇంకా పూర్తిగా జరిగితేతప్ప, లేకపోతే వచ్చే సంవత్సరాల్లో భారీ పథకాలకు అవకాశాలువన్నగిల్లిపోతవి.

కాలవ పంచవర్ష ప్రణాళిక రూపొందించబడేముందు ఒక ఆర్థిక సంఘం ఈనిమయాలన్నిటిని పరిశీలించవలసి వుంటుంది. ఈసంఘంతగుపరిష్కారాలు చేయగలదని తత్ఫలితంగా వచ్చే సంవత్సరాల్లో ఇంకెక్కువ భారీ పథకాలను ప్రారంభించగలమని కాకు గట్టి నమ్మకంవుంది. పరేశాని ఇంకొక విషయం వుంది. భారీపథకాల నిర్వహణకు కావలసిన రాష్ట్ర వసతులను మనం సమీకరించుకోవలసి వుంటుంది. గడచిన ప్రణాళిక ఫలితంగా ఇదివరకే పర్వడిన ఉత్పత్తి వసతులను ఇంకెక్కువగా వినియోగించుకోవటంతో మనమీ బాధ్యతను నిర్వర్తించగలమని మన ఆర్థికవ్యవస్థ సత్వరంగా అభివృద్ధి చెందగలదని నేను ఆశిస్తున్నాను.

# బడ్జెట్ పై ప్రతిపక్షాల విమర్శ

(1వ పేజీ తరువాయి)

శ్వరరావు అన్నారు.

కరువు ప్రాంతాలలో సహాయక చర్యలకై కేటాయించిన మొత్తం ఎంతమాత్రం చాలదని కమ్యూనిస్టుపక్షనేత శ్రీ పూలనుబయ్య అన్నారు.

గత సంవత్సరం బడ్జెట్ లో కోటు 12 కోట్లు రూపాయలు కాగా ఈ సంవత్సరం ఇన్ని పన్నులు పెంచిన తరువాత కూడా 5 కోట్లకుపైగా కోటు పర్వడడం విచారకరమనీ, మధ్యనిషేధాన్ని రద్దు చేసి, పరిశ్రమలను అభివృద్ధి చేయనిదే రాష్ట్రంఆర్థికపరిస్థితిమెరుగుకాదని

రిపబ్లికన్ పార్టీ నాయకులు శ్రీమతి జె. ఈశ్వరీబాయి అన్నారు.

ఈ బడ్జెట్ ద్వారా 18 కోట్ల మేరకు అదనంగా పన్నులు విధించారని జనకాంగ్రెస్ నాయకుడు శ్రీ కాకి రామబాధం అన్నారు.

"వచ్చే ఏడాదికూడా ప్రజలకు ఈ కష్టాలు తప్పవు. ఈ బడ్జెట్ లో ఆశాజనకమైన విషయమేమీ లేదు" అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జి. శివయ్య అన్నారు.

వాస్తవిక మైన అంశాలపై ఆధారపడినవి గాక ఊహాజనితమైనఅంచనాలే ఈబడ్జెట్ లో కలవని పి.డి.పి. నాయకుడు డాక్టర్ టి. సూర్యనారాయణమూర్తి అన్నారు.

నిరుద్యోగసమస్య పరిష్కారం గురించి గానీ, ధరలపెరుగుదల పరిష్కారం గురించిగానీ, బడ్జెట్ లోప్రస్తావించకపోవడం విచారకరమని జనసంఘ నాయకుడు అన్నదాత మాధవరావు అన్నారు.

పామరుడ్డుని పై పరిశీత భారం వేయడానికి ప్రతిపాదనమే ఈబడ్జెట్ వచ్చినదని సంయుక్త సోషలిస్టు నాయకుడు శ్రీ భద్రి విశాల్ పిట్టి అన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టి స్థిరీకరిస్తామని ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నీ బూటకాలేనని అప్పుడు తేలిపోయినదని శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి.పి. రాఘవాచారి అన్నారు.

కొఠారి కమిషన్ సిఫార్సులనుఅమలు చేస్తామని ఉపాధ్యాయులకు కేంద్రంతో సమానంగా కరువుభత్యం సరఫరా చేస్తామని ఉద్యోగులకు ప్రభుత్వం హామీ ఇవ్వనిదాకా లో ఈబడ్జెట్ తో అసంతృప్తి చెందిన ఉపాధ్యాయులు ఉద్యోగులు ఇప్పుడు ఆందోళనకు పూనుకొనగలరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రణాళికా పెట్టుబడిని ఏయేడాదికి ఆయేడాది క్రమంగా తగిస్తూఉండడం, ఆర్థిక రంగంలో విధానమంటూ లేకచేస్తున్న లోపాలుచూపి ఈ ప్రభుత్వం ఇక ప్రజలకు ఎట్టిమేలు చేయజాలదని ధృవపడుతున్నదని శ్రీ రాఘవాచారి అన్నారు.

వెకండరీ స్థాయివరకు బాలురకు కూడా ఉచిత విద్య, [illegible] అన్నిపక్షాలవారు హర్షం ప్రకటించారు.

బడ్జెట్ ఆశాజనకరంగానూ నిరాశాజనకంగానూ ఉన్నదని జనసంఘం నాయకుడు శ్రీ వి. రామారావు అన్నారు.

ఈ బడ్జెట్ వల్ల ఏదో ఒరుగుతుందని నాకు ఆశించలేదు కాబట్టి ఇప్పుడు తనకు ఎట్టి నిరాశా కలుగలేదని శ్రీ సింగరాజు రామకృష్ణయ్య అన్నారు. ఇంతకు పూర్వం బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశ పెట్టిన తరువాత పన్నుల విషయం వచ్చేదనీ అయితే ఇప్పుడు పన్నులే ముందువచ్చి పడినవనీ. ప్రణాళికా పద్ధతి విషయం ఎంతగానో గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఇప్పుడు ఈ పద్ధతికి స్వస్తి చెప్పినదని ఆయన అన్నారు.

మధ్య తరగతి ఉద్యోగులకు ఈ బడ్జెట్ తీవ్రమైన నిరాశ కలిగిస్తున్నదని శ్రీ పి. శ్రీరామమూర్తి అన్నారు. రాష్ట్రంలో తీవ్ర సమస్యగా ఉన్న నిరుద్యోగ పరిస్థితి గురించి ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్న సూచనలు లేవని ఆయన అన్నారు.

కొఠారి కమిషన్ సిఫార్సుల అమలు విషయం బడ్జెట్ లో ప్రస్తావించనందుకు శ్రీ ఎన్.టి.పి.వి. కూర్మాచార్యులు విచారం ప్రకటించారు. తీవ్రమైన కరువుకు గురియవుతూఉన్న శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలవిషయం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు.

నిధులకొరత ఉన్నప్పటికీ వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో అధికోత్పత్తికి హామీ మొత్తాలపెంచేకేటాయించారని చేటిపరిస్థితులలో ఇంతకంటేమంచి బడ్జెట్ రూపొందించడం సాధ్యంకాదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రశంసించారు.

## బడ్జెట్ విశేషాలు

(1వ పేజీ తరువాయి)

*121 నుండి 120 లక్షలకు హెచ్చింపు.*

* *అడవులలో ఉచితంగా పశువులు మేపుటనే సౌకర్యం.*
* *గృహ నిర్మాణానికి ఉచితంగా పొరక కోసుకువెళ్ళే సౌకర్యం.*
* *ప్రభుత్వోద్యోగుల గృహ నిర్మాణ ఋణాలకై కేటాయింపు 8 లక్షల నుండి 20 లక్షలకు హెచ్చింపు.*
* *నగరకార్పొరేషన్ సహాయక గ్రాంటు 9 లక్షల నుండి 20 లక్షలకు హెచ్చింపు.*

## నేటినుండి జయప్రకాశ్ విదేశ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

జర్మనీ, యుగోస్లావియా, రష్యా, అమెరికా యూరప్ దేశాలలో పర్యటన జరిపే నిమిత్త [illegible] జయప్రకాశ్ నారాయణ [illegible] రేపు [illegible] లయిలుదేరనున్నారు.


నేడే చూడండి నేడే చూడండి

ప్రేక్షకులు ప్రముఖంగా పొగడుచున్న చిత్రం!

జమున, హరనాథ్, గుమ్మడి, పండరీబాయి, చలం, రమాప్రభ, డా॥ రమేష్, రావికొండలరావు, ఛాయాదేవి, మిక్కిలినేని.

ప్రభాత్ హైద్రాబాద్ మనోహర్ సికింద్రాబాద్

నేటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు:
ఉ: 11-00, 2.30, 6-00, 9.30

నేడే అడ్వాన్స్ బుకింగ్
ఆటల సమయాలలో మాత్రమే

రాజరాజేశ్వరి - వరంగల్

నేడే ఉదయం 11-00 గంటల ఆటతో విడుదల!

విజయసారథి ప్రొడక్షన్స్‌వారి

# వీరపూజ

నటీనటులు:

కాంతారావు, కాంచన, బాలయ్య, వాసంతి, రేలంగి, వాణిశ్రీ, పద్మశ్రీ నాగయ్య, జి. వరలక్ష్మి, లింగమూర్తి, లక్ష్మీకాంతం

దర్శకత్వం: ఆమంచర్ల శేషగిరిరావు

నిర్మాతలు: పాలవరపు కేశవులచౌదరి, లం. నేని లక్ష్మయ్యచౌదరి

కమల్ - హైద్రాబాద్ అలంకార్ - సికింద్రాబాద్

శుక్రవారం 16నుంచి ఆదివారం 18వ తేదీవరకు రోజూ 4 ఆటలు:
ఉ: 11.00, 2.30, 6.00, 9.30

రామా - వరంగల్

వాణీరి లీజ్


Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.&.L. Editor: Gora Sastry.